
# కారణ జన్ములు

## కాటన్ - వీరన్న



బుడ్డిగ సాయి గణేష్

గోదావరి
మహాపుష్కరం 2015

Scanned by CamScanner

## ' కారణజన్ములు' పుస్తకావిష్కరణ




నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ' కారణ జన్ములు' పుస్తకావిష్కరణ తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజ్ వద్ద 15 మే 2015 తేదీన జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి శ్రీ అశోక్ గజపతిరాజు, ఉపముఖ్యమంత్రి ,హోమ్‌మంత్రి శ్రీ నిమ్మకాయల చినరాజప్ప, ఆర్థిక శాఖా మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు, దేవాదాయశాఖామంత్రి శ్రీ పైడికొండల మాణిక్యాలరావు, జలవనరుల శాఖామంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు, రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగంటి మురళీమోహన్, రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజమండ్రి అర్బన్ శాసనసభ్యులు శ్రీ ఆకుల సత్యనారాయణ, పుస్తక రచయిత మరియు పరిశోధకుడు శ్రీ బుడ్డిగ సాయి గణేష్, రాజమండ్రి మేయర్ శ్రీమతి పంతం రజనీశేషసాయి మరియు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

Scanned by CamScanner

తెలుగుజాతిని వెలుగుబాటలో నడిపిస్తున్న

కారణజన్ములు నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు

## శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి



హృదయపూర్వక వందనములతో...............



Scanned by CamScanner

# KAARANA JANMULU

## (COTTON VEERANNA)

ప్రథమ ముద్రణ : 2015
First Edition : 2015
No. of Copies : 5000

© 2015 Buddiga Sai Ganesh

సర్వహక్కులు రచయితకు, రచయుతవారసులకు మాత్రమే కలిగియున్నవి.

ఈ చిన్న పుస్తకం ప్రచురణ సంస్థలలోను, బుక్ స్టాల్స్‌లోను రూ॥ 25/-లకు లభించును. మరియు భవిష్యత్ తరాల కొరకు కాటన్ మ్యూజియంలోను, జలవనరుల శాఖ కార్యాలయములలోను ధవళేశ్వరం చీఫ్ ఇంజనీర్ సూపరింటెండెంట్ హెడ్‌లాక్ ఆఫీసులలోను ఉచితముగా లభించును.

కవర్‌పేజీ దిగువ-కాటన్-వీరన్నల గోదావరి తీర పరిశీలన
వెనుకపేజీ దిగువ-ధవళేశ్వరంలోని నిర్మించిన ఆనాటి ఆనకట్ట


డిజైనర్ : **అంగర వెంకట్,** సెల్ : 9885867426
డి.టి.పి. : **యస్.యస్. గ్రాఫిక్స్,** సెల్ : 9966440796
వర్ణచిత్రలు : **ధవళేశ్వరంలోని ప్రముఖ చిత్రకారులు రామారావుగారు వేసినవి**

ప్రతులకు :
**అంగర వెంకటేశ్వరరావు (వెంకట్)**
ఫోటోమేజిక్, మెయిన్ రోడ్, మండపేట - 533 308
సెల్ : 9885867426
మరియు
**బుడ్డిగ సాయిగణేష్**
ఇంటి నెం. 8-2-269/19/152.ఎ, వీధి నెం. 6,
ఇందిరానగర్, హైదరాబాద్ - 500 033,
సెల్ : 9848066771, E-mail : buddigasaiganesh@gmail.com



Scanned by CamScanner

**క్రీ॥శ॥ 1847 గోదావరి ఆనకట్ట నిర్మాణ సమయములో ఆర్థర్ కాటన్ 44 సంవత్సరముల నడి వయస్సు వారు. అప్పటి ఆయన ముఖవర్ఛస్సు.**



అప్పటికింకా భారతదేశంలో ఫోటోగ్రఫీ కళ ప్రవేశించలేదు. ఆ కారణంగా మనమందరం సర్వసామాన్యంగా ఇప్పుడు ఇతర చోట్ల చూస్తున్న కాటన్ దొరగారి ఫోటో 76 సంవత్సరముల వయస్సులోనిది.



Scanned by CamScanner

**క్రీ॥శ॥ 1847 గోదావరి ఆనకట్ట నిర్మాణ సమయములో ఆర్థర్ కాటన్ గారితో శ్రీ వీణెం వీరన్న గారు పనిచేసిన సమయములో ఈయన గారి వయస్సు 50 సంవత్సరములు**




అప్పటికింకా భారతదేశంలో ఫోటోగ్రఫీ కళ ప్రవేశించలేదు.

ఆ కారణంగా ఆ రోజులలో చిత్రకారులచే వేయించబడిన వర్ణచిత్రమిది.




Scanned by CamScanner

# ముఖ్యమంత్రిగారి ఔదార్యం
# తొలి తెలుగు ఇంజనీర్ శ్రీ వీణెం వీరన్న
# వారసుడికి సన్మానం - ఆర్థిక సహాయం ప్రకటన




శ్రీ వీణెం నారాయణ రావును సన్మానిస్తున్న ముఖ్యమంత్రి చిత్రంలో
ధవళేశ్వరం బ్యారేజ్ సూపరింటెండెంట్ శ్రీ సుగుణాకరరావు, రాజమండ్రి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఆకుల సత్యనారాయణ
మరియు వీణెం వీరన్న 5వ తరం వారసుడు వీణెం భాస్కరరావు



శ్రీ వీణెం వీరన్న 4వ తరం వారసుడు శ్రీ వీణెం వెంకట నారాయణరావును సన్మానించి రూ॥ 10,00,000/- అక్షరాల పదిలక్షల
రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించిన మన నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు చిత్రంలో
జలవనరుల శాఖామాత్యులు - శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు మరియు పుస్తక రచయిత - శ్రీ బుడ్డిగ సాయిగణేష్



Scanned by CamScanner

# ధన్యవాదములు



ఈ పుస్తకములో ముద్రించిన 17వ పేజీ నుండి 26వ పేజీ వరకు ఉన్న 'కాటన్ దొరకు గోదావరిని చూపించిన మన తొలి తెలుగు ఇంజినీరు' వ్యాసము యథాతథంగా స్కాన్ చేసి రాజమండ్రి పార్లమెంటు సభ్యులు శ్రీ మాగంటి మురళీ మోహన్ గారికి మెయిల్ పెట్టగానే వెంటనే స్పందించి హైదరాబాద్‌లోనున్న తమ జయభేరి ఆఫీసుకు పిలిపించుకొని ఆసక్తిగా తొలి తెలుగు ఇంజనీర్ గురించి క్షుణ్ణంగా అన్ని విషయాలు తెలుసుకొని నా వద్దనున్న సాక్షాధారాలను పరిశీలించి వెంటనే 'మీరు రాజమండ్రి వెళ్ళండి ధవళేశ్వరం సి.ఇ. హరిబాబుకు నేను ఫోన్ చేసి చెబుతాను, వీణెం వీరన్నగారి శిలాఫలకం ఎక్కడుందో ముందుగా వారికి చూపించి ఎటువంటి అడ్డంకులు లేకుండా అచ్చటి చెట్లను తొలగించి ఆ ప్రదేశమంతా శుభ్రం చేయించి రండి' అంటూ నాకంటే ఎక్కువగా ఎంతో ఆత్రుత కనబరచి ఈ కార్యక్రమములో ఉత్సాహం చూపించి నన్ను ప్రోత్సహించడమే కాకుండా, ది. 12-10-2014 వీణెం వీరన్నగారి వర్ధంతి సభకు విచ్చేసి ఆయన చేతులు మీదుగా అప్పటికే నాచే మెరుగులు దిద్దించబడి ఉన్న పాత శిలా ఫలకాన్ని నూతనముగా ఆవిష్కరించి అచ్చట ప్రదర్శనా సమాచారాన్ని తెలియపర్చుటకై స్థాపించిన బోర్డును, హెడ్‌లాక్‌లోని వీణెం వీరన్న గారి చిత్ర పటాన్ని, కాటన్ దొరగారి చిత్రపటం ప్రక్కనే ఆవిష్కరించి మన తొలి తెలుగు ఇంజినీరును వెలుగులోనికి తేవడానికి ఎంతగానో కృషి చేసారు... చేస్తున్నారు.

త్వరలో ధవళేశ్వరం హెడ్‌లాక్ వద్ద ఉన్న మన తొలి తెలుగు ఇంజినీరు శిలాఫలకం ఉన్న ప్రదేశములో నవ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారి ఆర్థిక సహాయముతో తొలి తెలుగు ఇంజినీరు శ్రీ వీణం వీరన్నగారి శిలా విగ్రహాన్ని నిర్మించేందుకు వాగ్దానం చేయుటకాక, ఆ సంకల్ప ఆకాంక్షతో నేటికి కృషి చేస్తున్నారు. వీరి కృషి ఫలించి పుష్కరాల సమయానికి మన తొలి తెలుగు ఇంజినీరు శిలావిగ్రహం కూడా మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా ఆవిష్కరించబడుతుందని ఆశిస్తున్నాను....


**బుడ్డిగ సాయి గణేష్**
రచయిత, పరిశోధకుడు, దర్శక నిర్మాత




1867లో ఈస్ట్ ఇండియా కంపెనీవారు వేయించిన శిలాఫలకం ధవళేశ్వరం బ్యారేజీ హెడ్‌లాక్ ఆవరణలోనే ఉందని తెలియపరుస్తూ, పరిశోధకుడు శ్రీ బుడ్డిగ సాయిగణేష్ నెలకొల్పిన ఐరన్ బోర్డు మరియు ఈస్ట్ ఇండియా కంపెనీవారి ఈ శిలాఫలకాన్ని నూతనముగా ఆవిష్కరించిన పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగంటి మురళీమోహన్



## ఉగ్రగోదావరి నదిపై నిర్మించిన ప్రథమ ఆనకట్ట



1847 నుండి 1852 వరకు కాటన్ దొరగారి ప్రణాళిక రూపకల్పనలతో వీరన్నగారి సారధ్యంలో నిర్మించబడిన ఆనాటి గోదావరి నదిపై ఆనకట్ట ఇది విజ్జేశ్వరం వైపు నుండి ఆనాడు చూస్తుంటే ఈ విధంగా కనిపించేది.

జలవనరుల శాఖామాత్యులు

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు గారు



## అభినందనలు

మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి చేతుల మీదుగా ఆవిష్కరించబడిన ఈ చిన్న పుస్తకం చదివి, అందులోని ఆసక్తికర చారిత్రాత్మక విశేషాలను తెలుసుకొని చాలా ఆనందపడ్డాను. జలవనరుల శాఖామంత్రిగా నేను ఉన్నప్పుడు ఈ పుష్కరాల సందర్భములోనే ఈ పుస్తకం విడుదలౌతున్నందుకు మరింత ఆనందపడ్డాను. ఇంతకు ముందు మరే ఇతర రచయితలు పరిశోధించి, పరిశీలించి, విశ్లేషించి వ్రాయని యదార్ధ విషయాలను ఈ పుస్తక రచయిత బుడ్డిగ సాయి గణేష్ సాక్ష్యాలతో సహా వివరిస్తూ, అసక్తికరంగా వ్రాసారు. పూర్తిగా మరుగున పడబోతున్న మన తొలి తెలుగు ఇంజనీర్ శ్రీ వీణం వీరన్నగారి ఉనికిని తెలియజేస్తు, ఆయనగారు గోదావరి ఆనకట్ట నిర్మాణ సమయంలో పోషించిన పాత్రను విశిష్ఠంగా వివరించి చెప్పారు.

శ్రీ బుడ్డిగ సాయిగణేష్ గారు మరుగున పడుతున్న మరెందరో చరిత్రలు సేకరించి గ్రంథస్థం చేస్తున్నారని తెలిసి సంతోషపడుతూ, వారు భవిష్యత్ కాలంలో మరెందరో విశిష్ఠ వ్యక్తుల గురించి తెలియచెబుతారని ఆశిస్తూ వారిని అభినందిస్తున్నాను.

నవ్యాంధ్రప్రదేశ్

జలవనరుల శాఖామాత్యులు

**శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు**



Scanned by CamScanner

# అంకితం



**Dr. M. Gangaiah**
State Senir Dentist
Rajahmundry


**కారణజన్ములు** కోవలోనికే వచ్చే ప్రముఖ దంతవైద్యులు శ్రీ యం. గంగయ్యగారు, ది.15-08-1935 సం॥లో చిత్తూరు జిల్లాలో జన్మించారు. చిన్నతనం నుండి దేశభక్తి పశుపక్షాదుల మీద అపేక్ష ప్రజాప్రయోజన కార్యక్రమాలమీద ఆసక్తి కలిగియుండి విద్యార్థి దశనుండే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, యుక్తవయస్సు వచ్చేసరికి జిల్లా వ్యాప్తంగా ఆదర్శయువకుడిగా పేరుగాంచారు. ఆ కాలంలో ఉన్నత చదువులకోసం ఆనాటి మదరాసు పట్టణానికి వెళ్ళి దంతవైద్యులుగా దృవపత్ర అర్హతను పొంది కడప డెంటల్ కాలేజి ప్రిన్సిపాల్‌గా ఉన్నత పదవిని అలంకరించి రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది యువతీయువకులకు దంతవైద్యంలో శిక్షణనిచ్చి వారికి మార్గదర్శకత్వం నిర్దేశించారు. 1960లో రాజమహేంద్రికి చెందిన **భాగ్యలక్ష్మిగారితో వివాహం** జరిగి ఆ తదుపరి రాజమహేంద్రిలోనే శాశ్వత స్థిరనివాసం ఏర్పరుచుకొని ఆనాటి నుంచి ఈనాటి వరకు రాష్ట్ర జిల్లా వ్యాప్తంగా ఎందరెందరో పెద్దలకు ప్రముఖులకు దంతవైద్యం అందిస్తూ దేశవ్యాప్తంగానే **పంటివరుస పట్టీలు** కట్టడంలో ప్రత్యేక గుర్తింపునొందారు. నిరుద్యోగ, నిరుపేద, బడుగువర్గాల వారికి అతి తక్కువ రుసుములో దంతవైద్యసేవలు అందిస్తూ అందరిచేత రాజమండ్రి డాక్టరుగారు **దేవుడు** అనిపించుకున్నారు.

ఇంతేకాకుండా 1980 నుండి బ్లూక్రాస్ అసోసియేషన్ అనే జంతుసేవా సంస్థను స్థాపించి ఆనాటినుండి ఈనాటి వరకు ప్రతి నెలా లక్షరూపాయలకు పైబడి వ్యయం చేస్తూ రాజమండ్రినగర వ్యాప్తంగానున్న శునకాలకు, పశుపక్షాధులకు రక్షణ కల్పిస్తూ వాటికి ఎటువంటి వ్యాధలు రాకుండా సకాలంలో మందులు, ఇంజక్షనులు ఇస్తూ ఆమూగజీవాలు ప్రమాదాలకులోనైన సందర్భాలలో మనుష్యులకు మించిన వైద్యాన్ని సదరు వైద్యులచేత ఇప్పించి అనేక మూగజీవాలను బ్రతికిస్తూ ముఖ్యంగా రాజమండ్రినగరంలో **పిచ్చికుక్క** అనేది లేకుండా ఎప్పటికప్పుడు వాటిని పట్టితెప్పించి తగిన చికిత్సలు చేస్తు వాటి సంతానాన్ని అధికంగా పెరగనీయ్యకుండా వాటికి కుటుంబ నియంత్రణా ఆపరేషన్లు చేయిస్తు ఇప్పటి వరకు ఎటువంటి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల, వ్యక్తుల, ఆర్థిక సహాయ సహకారాలు లేకుండానే ఎంతోమంది సేవకులను, జంతు రవాణా వాహనాలను వినియోగిస్తూ, వారికి జీతభత్యాలు ఇస్తు ఈ జంతుసేవ కార్యక్రమాలను ఎంతో దయతో నిర్వహిస్తున్నారు. **ఇటువంటి మహానుభావులను కారణజన్ములు అనే అంటారు యావత్ ప్రపంచ జంతుప్రేమికులు.** ఇప్పటకీ 80 ఏండ్ల వయస్సులో కూడా శ్రీ డా॥ యం. గంగయ్యగారి నిత్య దినచర్య ఏమిటంటే! ప్రతిరోజూ తెల్లవారుజామున 3 గంటలకు లేచి దాదాపు 20 నుండి 50 కుక్కపిల్లలకు పాలుపట్టించే ఏర్పాటుచేసి వారి స్వగృహంలోనే కాకుండా వివిధ ప్రాంతాలలోనుండే అనేక కుక్కలకు వైద్య, ఆహారసదుపాయాలు చూసుకొని ఆ తదుపరి 6 గంటలనుండి 9 గంటల వరకు రాజమండ్రినగరంలోనున్న ఇతర వీధికుక్కలకు కూడా ప్రత్యేకంగా వండించిన మాంసాహారాన్ని అందించి వచ్చిన తరువాతే ఉదయం 11 గంటల నుండి పురప్రజలకు దంతవైద్య సేవలు అందిస్తారు. ఇటువంటి మహోన్నతహృదయులను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో వీరిలా మరికొందరు **కారణజన్ములు** ఉద్భవించాలని మనసారా ఆశిస్తూ ఆ దైవాన్ని ప్రార్థిస్తూ ఈ పుస్తకాన్ని వీరికి అంకితమిస్తున్నాను.




Scanned by CamScanner

# ఉభయ గోదావరి జిల్లాలలో కాటన్ మహాశయుని స్మృతి చిహ్నంగా ప్రప్రథముగా నిర్మించిన కాటన్ విగ్రహాలు



ఆనాటి గోదావరి డెల్టా సిస్టమ్ కమ్యూటీ అధ్యక్షులు శ్రీ వడ్డి వీరభద్రరావు సారధ్యములో నిర్మించబడిన ఈ కాటన్ విగ్రహాన్ని ధవళేశ్వరం బ్యారేజీ సెంటర్‌లో నాటి ప్రణాళిక మండలి ఉపాధ్యక్షులుగా ఉన్న శ్రీ గోరంట్ల బుచ్చియ్య చౌదరి గారు ది. 31-01-1989 సంవత్సరములో ఆవిష్కరించారు.



ప్రప్రథమముగా పశ్చిమ గోదావరి జిల్లా, అత్తిలి మండలం, కొమ్మర గ్రామములో శ్రీ మంతెన కృష్ణం రాజు గారిచే ది. 15-6-1997 న నిర్మింపబడిన ఈ శిలా విగ్రహం శ్రీ కనుమూరి బాపిరాజు గారి సతీమణి అన్నపూర్ణమ్మ గారు ఆవిష్కరించారు.



# కారణ జన్ములు సూచించిన ఇతర ప్రణాళికలు



1. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్త చెరువులను పరీక్షించి, నీటి పారుదలను పరిశీలించి లోతు చేయుట, గట్టులను పటిష్ఠం చేయుట.
2. గోదావరి సాగర సంగమ ప్రాంతాల నుండి మద్రాసు వరకు ప్రజాప్రయోజనాల దృశ్య వాణిజ్య వర్తక అవసరాల కొరకు నౌకాయానానికి అనువైన విధంగా పరిస్థితులను కల్పించి నూతన రేవులను నిర్మించుట.
3. ఎగువ గోదావరి వార్ధానది అనుసంధానం చేసేందుకు 150 మైళ్ళ కాలువను త్రవ్వి ఇటు నౌకాయానానికి, అటు పంట పొలాల పోషణకు వినియోగించుకోవటం.
4. గోదావరిని తపతినదితో కలిపేందుకు 300 మైళ్ళ కాలువను త్రవ్వించి పాడిపంటల సాగునీటి అవసరాల కొరకు మరియు కాకినాడ సూరత్ నౌకాయాన మార్గంగా వినియోగించుకోవటం కొరకు.
5. కృష్ణానదిని నౌకాయానానికి అనువుగా పూర్వ జల మార్గాలను ఆధునీకరించడం, నూతన కాలువలను త్రవ్వించడం.
6. కడప దగ్గరనున్న తుంగ భద్ర కాలువ నుంచి నెల్లూరు వద్దనున్న ఉత్తర తీర కాలువతో అనుసంధానం చేసి పంటల పోషణకు రవాణాకు రెండు విధాల ఉపయోగించుకొనేలా 80 మైళ్ళ కాలువను త్రవ్వడం
7. తుంగభద్ర మీద 300 కోట్ల ఘనజల గజాలను నిలువ చేసే జలాశయం బళ్ళారికి పశ్చిమాన నిర్మింపజేసి ఆ ప్రాంతం పంట పొలాలను అభివృద్ధి చేయటం.
8. తుంగభద్ర జలాశాయం నుండి శ్రీరంగపట్టణం దగ్గరనున్న కావేరి దక్షణ భాగానికి ఉత్తరాన కృష్ణ భీమా నదుల మీదుగా నైజాము ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు 800 మైళ్ళ అతి పెద్ద పంట కాలువను త్రవ్వించడం
9. పెన్నానదికి అడ్డుగ కట్టపోసి కొండలు దిగేచోట నెల్లూరుకు 40 మైళ్ళ ఎగువన ఉత్తరాన కృష్ణనదికి కర్ణాటక మీదుగా దక్షిణాన ఉన్న పాత చెరువులకు త్రాగు నీరు, సాగు నీరు సంపూర్ణముగా అందేలా నూతన కాలువలను త్రవ్వించడం.
10. కాకినాడ తూర్పుతీర కాలువతో వరుస కాలువలను అనుసంధానం చేసి ఆనాటి మన గంజాం జిల్లాను శశ్యస్యామలం చేసేందుకు 200 మైళ్ళ పొడుగున ప్రధాన కాలువను ఒకటి త్రవ్వించటం.

ఇలా మన తొలి తెలుగు ఇంజనీరు శ్రీ వీణెం వీరన్న గారు సేకరించిన సమాచారముతో అనేక నూతన ప్రణాళికలను, పథకాలను సూచించారు తెలుగు ప్రాంత అభివృద్ధి కొరకు కాటన్ దొరగారు.



Scanned by CamScanner

# తెలుగువారందరికి నమస్సుమాంజలి

జలవనరులే జాతి సిరులని తలంచి మన పూర్వికుల నుండి నేటి ఆధునికుల వరకు ఎందరెందరో జలవసతులను వినియోగించుకొనేందుకు ఎన్నెన్నో ఘనమైన కార్యక్రమాలు కార్యాచరణలో పెట్టారు వాటిని కొనసాగిస్తున్నారు. వీరందరిలో ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో 13 శతాబ్దంలోనే కావేరీ నదిపై ఆనకట్టలను నిర్మించిన చోళప్రభువులు ప్రధములు, కాగా 18వ శతాబ్ధములో గోదావరి నదిపై ఆనకట్టను నిర్మించిన ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రతినిధి ఆంగ్లేయుడు సర్ఆర్ధర్ కాటన్ మరియు తెలుగుజాతి గర్వించదగ్గ పురుషోత్తముడు శ్రీ వీణెం వీరన్నలు ప్రముఖులు. ఒకరు అపరభగీరధుడైతే, రెండవ వారు మన గౌతమీ పుత్రుడు.


గోదావరి బ్యారేజిని నిర్మించిన 'సర్ఆర్ధర్ కాటన్' గురించి అందరికి తెలుసు, కానీ ఆయనకు అడుగడుగునా ఆత్మస్థైర్యానిస్తూ అత్యంత సన్నిహితుడుగా అహర్నిశలు శ్రమించి నిజమైన విశ్వాసపాత్రుడిగా ఒక మంచి భారతీయ స్నేహితుడిగా సర్ ఆర్ధర్ కాటన్‌తో కలిసి నడిచి పని చేసిన గౌరవనీయులైన మన తెలుగువాడు శ్రీ వీణెం వీరన్న గారు. ఈయన గురించి ఎవరికి తెలియదనే మనం చెప్పుకోవాలి. ఎందుకంటే? ఈయన గురించి అతి కొద్దిమంది అనగా ఇప్పటి వరకు కాటన్ గురించి గాని, గోదావరి బ్యారేజి మీద గాని వ్యాసాలు, పుస్తకాలు వ్రాసిన వారిలో కనీసం ఐదు మంది కూడా ఈయన గురించి సరియైన సమాచారం ఇవ్వలేకపోయారు. శ్రీ వీణెం వీరన్న గారి జీవిత విశేషాలలో ముఖ్యఘట్టాలను, సమాచారాలను, జనన మరణ తేదీల వివరాలను సేకరించలేక పోయారు. గౌరవనీయులైన పదిమంది రచయితల రచనలలో క్లుప్తంగా తెలిపిన విషయాలు ఏమిటంటే? 1. గోదావరి ఆనకట్ట నిర్మాణంలో తెలుగువాడైన శ్రీ వీణెం వీరన్న అనేవారు కూడా ప్రముఖ పాత్రను పోషించారని, 2. ఆనకట్ట ప్రధాన లాకువద్ద ఉన్న రాతిగోడ మీద ఈయన పేరు చెక్కి ఇప్పటికీ ఉందని. 3. కాటన్ దొంగారే వీరన్న గారిని ఎంతగానో అనేక జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో



Scanned by CamScanner

కీర్తించారని. 5. శ్రీ వీణెం వీరన్న గారిని మెచ్చుకుంటూ ఈస్ట్ ఇండియా కంపెనీ వారు ఆయన్ని మరింతగా ప్రోత్సహిస్తు రాయ్‌బహదూర్ అనే బిరుదునిచ్చి సత్కరించారు. 6.ఆయన శ్రమకు ప్రతిఫలంగా 'మెర్నిపాడు' అనే గ్రామ శిస్తును వారి వంశవారికిస్తూ ఆర్డర్ పాస్ చేసారు. విక్టోరియా మహారాణి అధిపత్యంలోనికి భారతీయ సార్వభౌమాధికారం వచ్చిన తరువాత 1860 ప్రాంతంలో కాటన్ దొరగారితో పాటు శ్రీ వీణెం వీరన్న గారిని కూడా గౌరవించారు. ఇలా ఆనాటి నుంచి నేటి వరకు గౌరవనీయులైన వ్యాసకర్తలు, రచయితలు ఇంకా ఈయన గురించి వ్రాస్తూ ఈయన గారు ఎక్కడివారో? ఎక్కడ పుట్టాడో? ఏ కులం వాడో? ఏ మతం వాడో? ఏమి చదివి ఉన్నాడో? ఎలా కాటన్ దొరగారికి పరిచయమయ్యాడో? ఆనాటి ఆనకట్ట నిర్మాణానికి కావలసిన దాదాపు పదివేల మంది శ్రామికులను ఎక్కడెక్కడ నుంచి ఎలా తీసుకు వచ్చాడో? ఏ విధంగా వారికి తర్ఫీదు ఇచ్చాడో? అంటూ పై అంశాలపై తమ ఆసక్తిని వెళ్ళబుచ్చారు.

అయితే గత 30 సంవత్సరాల కాలంగా నేను అనేక ప్రాంతాలలో అనగా కలకత్తా, ముంబాయి, మద్రాసు, మహారాష్ట్ర, మచిలీపట్నం, విశాఖపట్టణం, ధవళేశ్వరం పరిసర ప్రాంతాలలో పర్యటించి, అనేక నూతన విషయాలను మరుగునపడిన వాస్తవాలను మీ ముందుకు తీసుకువస్తున్నాను.



ఆనాటి ఈస్ట్ఇండియా కంపెనీ వారు వేయించిన శిలాఫలకం



Scanned by CamScanner

# ప్రస్తావణ

భారతదేశంలోని ప్రకృతి సహజ మంచినీటి ప్రవాహాలను ఉప్పు సముద్రంలోకి వృధాగా పోనియ్యకుండా అడ్డుకట్టలు వేసి అనేక లక్షల పంట భూములను సాగునీరు. కోట్లాది మందికి త్రాగునీరు అందించిన వాడు సర్ ఆర్థర్ కాటన్. ముందుగా భారతదేశంలోని తమినాట కావేరీ నదిపై ఆనకట్ట నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించి ఆ తదుపరి జీవనదులపై ప్రపంచములోనే ప్రప్రధమముగా ఆనాటి అతిపెద్ద ఆనకట్ట అయిన గోదావరీ బ్యారేజిని నిర్మించి ఆ తరువాత కృష్ణానది మరియు ఉత్తరాదిలోని అనేక నదులపై ఆనకట్టలు. రిజర్వాయర్లు నిర్మించడంలో ప్రముఖ పాత్రము పోషించినవారు సర్ ఆర్థర్ కాటన్.

యావత్ భారతదేశం సస్యశ్యామలమై బంగారు పంటలు పండి భవిష్యత్‌లో అత్యంత సుసంపన్న దేశంగా భారతదేశం ఎదగాలని ఆనాడు కలలుకంటూ గంగా, యమునా, బ్రహ్మపుత్ర వంటి జీవనదులతో పాటు వర్షాభావజలాలతో పరుగిడుతున్న ప్రవాహనదులతో అనుసంధానం చేసి సంపూర్ణ భారతదేశానికి త్రాగునీరు. సాగునీరు అందించాలనే ప్రణాళికలను సంసిద్ధం చేసినవాడు సర్ ఆర్థర్ కాటన్.

అప్పటి ఈయన ప్రణాళికలను, సూచనలను రాబోయే రోజులలో అమలుపరచాలనే ఆకాంక్షలతో ఇప్పటి భారతదేశంలోని సకల రాష్ట్ర ప్రభుత్వాలు ముక్తకంఠంతో నొక్కి వక్కాణిస్తూ నేటి పార్లమెంటు, రాజ్యసభలలో ప్రతిధ్వనిస్తున్నాయి.

ఇటువంటి గొప్ప మహనీయుని జీవితచరిత్రలోని ఆసక్తికర అంశాలను వ్యక్తిగత జీవిత విశేషాలను, కృషి, పట్టుదల, అంకిత భావంతో ఆనాటి తమ బ్రిటీష్ ప్రభుత్వానే ఎదురించి సాధించిన విజయాలను, ఈ కార్యసాధనలలో కోల్పోయిన ఆయన యవ్వన జీవిత మాధుర్యాలను, సుఖసంతోషాలకన్నా ఆనాటి ప్రగతి వ్యతిరేకుల ప్రచారాన్ని, నాటి చాంధస్తుల శాపనార్థాలను, అవినీతిపరుల నిందారోపణలను భరిస్తూ, నిత్య అందోళనలతో, విదేశియులకు సరిపడని మన భారత ఉపఖండ వాతావరణంలో స్వతహాగా సహకరించని ఆయన శరీరారోగ్యంతో ప్రకృతిని, మృత్యువును, పరిస్థితులను



Scanned by CamScanner

ఎదురిస్తూ ఇతన స్వల్పకాలం మాత్రమే బ్రతుకుతాడు అని నిర్ధారించిన అనేక దేశాల వైద్యుల సూచనలను సవాలు చేస్తూ 96 ఏండ్లు ఆదర్శభావాలతో జీవించిన మహామంచి మొండి మనిషి సర్ ఆర్థర్ కాటన్. చనిపోయే చివరి రోజుల వరకు భారతజాతి ప్రయోజనాల కొరకు బ్రిటీష్ పార్లమెంటులో తన వాదనను వినిపిస్తూ భారతీయ ప్రగతికై ప్రణాళికలు రచిస్తూ మన దేశ చరిత్రలో నేటికీ అజరామరమై ఉన్నారు.

అటువంటి మహోన్నత వ్యక్తి యొక్క ఆత్మబంధువు, ప్రాణస్నేహితుడు అయిన మన తెలుగువాడిని ఆ కాటన్ దొరగారే స్వయంగా కీర్తిస్తూ "వీణెం వీర్నగారే గనుక లేకుంటే ఈ గోదావరి నదిపై ఈ అద్భుతమైన ఆనకట్టను నేను ఇంతవేగవంతంగా, ఇంతసులువుగా ఇంత తక్కువ వ్యయంతోను ఎట్టి పరిస్థితిలోను పూర్తిచేయలేక పోయేవాడిని" అని ఆ కాటన్ మహాశయుడే అనేకమార్లు పేర్కొన్న మన భారతీయ తొలి తెలుగు ఇంజనీరు శ్రీ వీణెం వీరన్న గార్ల ఉత్తేజభరిత నిస్వార్థ త్యాగమయ చరిత్రను తెలుగువారికే గాదు భారతీయ, ప్రపంచ ప్రజలకు తెలియజెప్పాలన్న సంకల్పంతో రూపకల్పన చేసిన నిశ్చల చిత్రాల డాక్యుమెంటరీ మరియు చలనచిత్ర కథ ఈ చిన్న పుస్తక రూపములోని యదార్థ విశేషాలు.

## కృతజ్ఞతలు

1974 నుండి నా పరిశోధనలో నాకు సహకరించిన వెస్ట్ బెంగాల్ ప్రభుత్వ ఇరిగేషన్ అధికారులకు, కలకత్తా లైబ్రేరీయన్స్‌కు అట్లే తమిళనాడు, మహారాష్ట్ర ఇరిగేషన్ ఉన్నత అధికారులకు, లైబ్రేరీయన్స్‌కు, మచిలీపట్టణం, విజయవాడ, రాజమండ్రి విశాఖ పట్టణం జలవనరుల శాఖలోని సంస్కారవంతమైన ఉన్నత అధికారులకు ధవళేశ్వరం చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎస్.హరిబాబు మరియు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. సుగుణాకర్ గారికి అట్లే తన వద్ద నున్న రాజబహదూర్ పతకాన్ని నాకు చూపించి ఫోటో తీసుకోవడానికి అనుమతినిచ్చిన వీరన్న అజ్ఞాత వారసునికి, తరతరాలుగా వారసత్వంగా దాచిపెట్టుకొని ఉంచిన వీరన్న గారు వాడిన ఖడ్గాన్ని నాకు చూపించి కాటన్ మ్యూజియం వారికి ఈ ఖడ్గాన్ని కానుకగా ఇస్తానని వాగ్దానం చేసిన శ్రీ వీణెం ప్రసాదరావు, ఎ.ఇ గారి నా హృదయపూర్వక కృతజ్ఞతలు

- బుడ్డిగ సాయి గణేష్

# కాటన్ దొరకు గోదావరిని చూపించిన మన తొలి తెలుగు ఇంజనీరు

గోదావరి నీటితో పంటలు పండిస్తున్న గోదావరి తీరప్రాంత వాసులే కాకుండా గోదావరి పేరు వినిన వారు, గోదావరి నీరు త్రాగిన వారు, గోదావరి గాలి పీల్చిన వారు, గోదావరి ఆనకట్ట గురించి ఎంతో కొంత తెలివిసిన వారు మరియు రాష్ట్ర, దేశ, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ తప్పక తెలుసుకోవలసిన మహనీయుడు శ్రీ వీణెం వీరన్న గారు.

నేను మొదటి సారిగా నా 19వ ఏట 1974లో శ్రీ వీణెం వీరన్న గారి గురించి పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరంలోని గ్రంధాలయాలలోనూ, మా ఇంటిలో ఉన్న మా పూర్వీకులచే భద్రపరచబడి ఉన్న పాత పుస్తకాలను చదువుతూ, మా తాతగారు శ్రీ మార్గాని సుబ్బారావు గారు (రాజమండ్రి వాస్తవ్యులు) రచించిన 1942 నాటి 'గౌడ వంశోత్పత్తి మార్తాండము' అనే గ్రంథం యొక్క రెండవ భాగ వివరణలు చదువుతూ శ్రీ వీణెం వీరన్న గారి గురించి ఉన్న సమాచారాన్ని గ్రహించి అందులో శ్రీ వీణెం వీరన్న గారి తల్లిదండ్రుల పుట్టుపూర్వత్రాలు, కులగోత్రాల గురించి మరొకొన్ని విషయాలు తెలుసుకున్నాను. ఆ తరువాత 1986 వరకు అనేక పుస్తకాలు వ్యాసాలలో శ్రీ వీణెం వీరన్న గారి జీవి విశేషాలు ఏ మన్నా దొరుగుతాయో అనే ఆశతో బెంగాల్, తమిళనాడు, మహారాష్ట్ర వంటి ఇతర ప్రాంత గ్రంధాలయాలలోను వెదికే వాడిని ఇలా నాలో ఈ ఆసక్తి పెరగటానికి ప్రధాన కారణం అప్పటికే నేను చలనచిత్ర పరిశ్రమలో ప్రవేశించుయుండడమే.

మద్రాసులోని కొందరు సినిమా పెద్దలు, స్నేహితులు కాటన్ దొరగారి కూతురు 'లేడీహోప్' అనే ఆమె అప్పటికే కాటన్ దొరగారి జీవితచరిత్ర పుస్తకాన్ని వ్రాసి ఉందని అందులో శ్రీ వీణెం వీరన్న గారి ప్రస్తావన తెచ్చిందని చెప్పారు. స్వాతంత్ర్యం రాకముందు ఆ గ్రంధాన్ని చదివిన ఆనాటి మద్రాసు ప్రెసిడెన్సీలోని ప్రముఖ రాజకీయ నాయకులు, పెద్దలు శ్రీ బలుసు సత్యనారాయణ గారు కాటన్ దొరగారి మీద ఒక పుస్తకాన్ని వ్రాయగా,

ఆ తరువాత 1989లో శ్రీ కొత్తపల్లి వీరభద్రరావుగారు, 1994లో శ్రీ సిద్దాని నాగభూషణం గారు వంటి వార్ల రచనలను కూడా నేను చదివియున్నాను. మరియు లేడీహోప్ రచనను యధాతదంగా శ్రీ కవన శర్మగారు 2012లో అనువదించగా అది కూడా చదివియున్నాను. ఆ తదుపరి పుష్కరానికోసారి వచ్చే వ్యాసాలను చదువుతూ ఉన్న నేను ఏమైనా సరే శ్రీ వీణెం వీరన్న గారి సమగ్ర జీవిత చరిత్రను సేకరించి ఒక చలనచిత్రంగా నిర్మించాలనే తలంపుతో అదే పట్టుదలతో గత పుష్కర కాలం మంచి వివరీతంగా ప్రయత్నించుచూ ఎంతో విలువైన సమాచారాన్ని ఈ నాటికి సేకరించగలిగాను.

నేను కలకలత్తా, మద్రాసు, బొంబాయి, మచిలీపట్నం, విశాఖపట్టణం వంటి ప్రాంతాలలో నేను సేకరించిన ఈ సమాచార సేకరణలో శ్రీ వీణెం వీరన్న గారి వారసుల ప్రాంతాలను గుర్తించి నేటికీ మిగిలియున్న నాలుగవ, ఐదవ తరం వారసులతో ప్రత్యక్షంగా కలిసి సంభాషించి నాకు కావలసిన వివరాలను సేకరించడం జరిగింది. ఈ ప్రయత్నంలో శ్రీ వీణెం వీరన్న గారి వారసులలోనే కొందరు అసహనం ప్రదర్శించడం, అసలు తమకు ఏమి తెలియదని చెప్పడం నాకు ఆశ్చర్యం వేసింది. మరి కొందరు నేనేదో సొమ్ము చేసుకోవటానికి లేదా వారిని అర్థించడానికి వచ్చినట్లుగా వారు భ్రమపడి నన్ను అనుమానిస్తూ మాట్లాడిన సంఘటనలు నాకు ఎంతగానో ఆగ్రహాన్ని తెప్పించాయి. అయినా మన కోసం పుట్టిన ఒక మహనీయుడి జీవిత చరిత్రను సేకరించడంలో ఇటువంటి విషయాలను పరిగణలోనికి తీసుకో కూడదని నిర్ణయించుకొని అప్పటికే నాకు తెలిసున్న విషయాలను నా మనస్సులోనే దాచుకుని మరెన్నో నూతన విషయాల కొరకు అన్వేషణ చేసాను. ఈ నా జీవితాశయ పరిశోధనలో నేను ఆశించిన సమాచారం సంపూర్ణంగా నాకు అందటం నా అదృష్టంగా భావిస్తున్నాను. 2003 లో నేను అడిగిన వెంటనే తమకు తెలుసున్న విషయాలను వివరించి చెప్పిన శ్రీ వీణెం వీరన్న గారి నాలుగోతరం మనుమలు ఇప్పటి కీ॥శే॥ శ్రీ వీణెం సుబ్రహ్మణ్యేశ్వర రావు మరియు వెంకటేశ్వరరావు గార్లకు, వీరి సోదరుడు శ్రీ వీణెం వెంకట నారాయణ రావు గారికి, ఐదవతరం మనుమలు శ్రీ వీణెం మోహన్ నాగేంద్ర ప్రసాద్ గారికి, శ్రీ వీణెం భాస్కరరావు గార్లకు మరియు శ్రీ వీణెం అరుణ గార్లకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.



Scanned by CamScanner

# శ్రీ వీణెం వీరన్న గారి జీవిత విశేషాలు - విశిష్టతలు

గౌడబ్రాహ్మణ శాఖలోని శిష్టకరణాలు అనే శైవ మత కులంలో (అనగా ఇప్పుడు వీరిని ఒరిస్సా ప్రాంతంలో పట్నాయక్‌లు, మహంతులు అని కూడా పిలువబడుతున్నారు) పరాసర గోత్ర వంశస్తులుగా పుట్టారు. తండ్రిగారైన శ్రీ వీణెం కొల్లయ్యగారిది తరతరాల నుండి రాజమహేంద్రి నగరం. వీరి తాతముత్తాతలు రాజరాజనరేంద్రుని కాలంలో వారి వద్ద గణాంకులుగా ఉండేవారు. శ్రీ వీణెం వీరన్న గారి తల్లిగారైన వీరరాఘవమ్మ గారిది భద్రాచలం వద్దనున్న దుమ్ముగూడెం. ఈ పుణ్య దంపతులకు ప్రధమ కుమారుడిగా 1794 సంవత్సరం మార్చి నెలలో 3వ తారీఖున శ్రీ వీణెం వీరన్న గారు జన్మించారు. ఆ తదుపరి మరి ముగ్గురు సోదరులు మరియు ఒక సోదరి కూడా జన్మించారు. ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలన ప్రారంభమయ్యే నాటికి శ్రీ వీణెం వీరన్న గారి పూర్వికులు బ్రిటీష్ వారికి అత్యంత సన్నిహితులుగా మెలుగుతూ వివిధ శాఖలలో పని చేస్తూ ఉండేవారు. తండ్రిగారైన శ్రీ వీణెం కొల్లయ్యగారు బాల్యదశలో నున్న శ్రీ వీణెం వీరన్న గారిని బంధువుల ఇంటనే తల్లితోపాటు విడిచి పెట్టి మచిలీపట్టణంలో ఉద్యోగం చేస్తూ రాజమహేంద్రి వచ్చిపోతుండేవారు. ఆ విధంగా రాజమహేంద్రిలో స్థిరపడిన కుటుంబంతో శ్రీ వీణెం వీరన్న గారి అక్షరాభ్యాసం గోదావరీ తీరాన వేదపండితుల సమక్షంలో జరిగి ప్రాధమిక విద్య కూడా రాజమహేంద్రిలోనే పూర్తి అయింది.

ఆ తదుపరి మచిలీపట్టణంలోని ఆంగ్లో ఇండియన్ కళాశాలలో ఉన్నత విద్యను పూర్తి చేసుకుని తండ్రిగారి సూచనలతో ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వ ప్రధాన పరిపాలనా ప్రాంతమైన బెంగాల్ రాష్ట్రం వెళ్ళి అక్కడ ఓవర్‌సీర్ (7 సబ్జెక్టులతో కూడిన కోర్సు అనగా అగ్రికల్చర్, ఇర్రిగేషన్, ఇంజనీరింగ్, రోడ్స్, బిల్డింగ్స్, ఆర్ట్స్ & సైన్స్) ప్రధాన విద్యలను అభ్యసించి, ఆ తరువాత మద్రాసు ప్రెసిడెన్సీలో ఇంజనీరింగ్ విభాగంలో శిక్షణ పొంది అక్కడ అధికారుల సిఫార్సుల మేరకు 1840 నాటికి మరలా రాజమహేంద్రి



Scanned by CamScanner

వచ్చి బ్రిటీష్ ప్రభుత్వ నీటి పారుదల శాఖలో చిన్న ఉద్యోగిగా జీవితం కొనసాగిస్తున్న కాలంలో 1844 ఆగష్టు మొదటి వారంలో తొలిసారిగా గోదావరి పరివాహక ప్రాంతాన్ని పరిశీలించడానికి వచ్చిన ఆర్థర్ కాటన్ దొరగారికి స్వాగతాంజలి పలికి అప్పటి నుండి ఆయనకు సహాయకుడిగా శ్రీ వీఙెం వీరన్న గారు కొత్త జీవితాన్ని ప్రారంభించారు.

ఈ లోగా వీరన్నగారికి 1820లో ధవళేశ్వరం నకు చెందిన శ్రీ వెంకటేశ్వరి (వెంకాయమ్మ) అనే ఆమెతో వివాహం జరిగి ఐదుగురు సంతానం కూడా కలిగియున్నారు. ప్రథమ కుమారుడు శ్రీ వీఙెం వెంకట రత్నం, ద్వితీయ కుమారుడు శ్రీ వీఙెం జనార్ధన స్వామి, తృతీయ కుమారుడు శ్రీ వీఙెం కొల్లయ్య, చతుర్ధ కుమారుడు శ్రీ వీఙెం సీతారామస్వామి, కుమార్తె శ్రీ ఏలూరి బాపమ్మ గారు.

ఇక అప్పటి నుండి కాటన్ దొరగారికి సహాయకుడిగా మాత్రమే కాకుండా సభ్యుడిగా మెలుగుతూ అనేక ఘనమైన కార్యక్రమాలను నిర్వర్తించారు శ్రీ వీఙెం వీరన్న గారు. అందులో ముఖ్యంగా పేర్కొనవలసనవి 1. కాటన్ దొరగారికి నివాస వ్యవహారాలు, 2. ఆయన సామాజిక రక్షణ, 3. ఆయనకు కావలసిన ఇంటి పనిమనుషులు, నౌకర్లను సమకూర్చుట, 4. ఆయన ఆరోగ్య, ఆహార, అనారోగ్యం సందర్భాలలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకుని వ్యవహారాలు నడపటం. ఇవన్నీ చూసుకుంటునే గోదావరి ఆనకట్ట నిర్మాణ విషయంలో కాటన్‌దొరగారితో పాటు ఎటువంటి ప్రయాణ సౌకర్యాలు లేని (అప్పటికి మోటారు వాహనాలు లేవు గోదావరిలో యంత్రసహాయంతో నడిచే పడవలు లేవు) గోదావరి తీరం వెంబడి కాలినడకలతోనూ కొంత దూరం గుర్రాలపై స్వారీ చేస్తూ భోజన సదుపాయాలు లేని ఆయా మార్గాలలో ఆహారంగా అరటిపండ్లు, మామిడి, జామపండ్లు తింటూ ఆ గోదావరి నీళ్ళే త్రాగుతూ అనేక రోజులు, వారాలు, నెలల తరబడి రాజమహేంద్రి నుండి గోదావరి పుట్టుక ప్రాంత వరకు అట్లే రాజమహేంద్రి నుండి గోదావరి సముద్రంలో కలిసే ప్రాంత వరకు దాదాపు 1500 కిలోమీటర్ల పైబడియున్న ఎగువ దిగువ పరివాహక ప్రాంతాలలో ప్రయాణం చేసి అనాటి దారిదోపిడి దొంగల నుండి, క్రూరమృగాల నుండి, విషనాగుల నుండి ఎటువంటి ప్రమాదాలు



Scanned by CamScanner

కలుగకుండా కాటన్ దొరగారికి రక్షణనిస్తూ 1845 జులై ఆఖరి వారం వరకు తిరుగుతూనే వుండేవారు. అప్పటి వరకు ఆ సమయానికి కాటన్ దొరగారికి ఈస్ట్ ఇండియా కంపెనీవారు ఇద్దరు సహాయకులను మాత్రమే ప్రభుత్వం తరుపున ఇచ్చియున్నారు.

ఆ తదుపరి వర్షాకాలం ముగిసిన తరువాత నవంబర్ మాసం నుండి గోదావరి ఆనకట్ట నిర్మాణం ప్రారంభం అయ్యే వరకు గోదావరికి ఉన్న కుడి ఎడమల ప్రాంతాలలో ఇప్పటి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి మరియు కృష్ణా జిల్లాలు కలిసి 'రాజమండ్రి జిల్లా' అనే పేరుతో ఉన్న కాలంలో త్రాగునీరు, సాగునీరు కొరకు సుదీర్ఘమైన కాలువలు త్రవ్వించేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుని ఒక్కో సమయంలో నిద్రహారాలు కూడా లేకుండా అహర్నిశలు మారుమూల ప్రాంతాలలో సంచరిస్తూ కాటన్ దొరగారితో కలిసి ఆయ ప్రాంతాలోని రైతులకు, శ్రామికులను చైతన్య పరుస్తూ స్వచ్ఛందంగా ఆయా ప్రాంతాలకు గ్రామాలకు కావలసిన కాలువలను వారి శ్రమదానంతో వారే త్రవ్వుకునేలా ప్రోత్సహించేవారు.

1847 ఆనకట్ట నిర్మాణం ప్రారంభోత్సవం నాటికి వీరన్న గారి వయస్సు 53 ఏండ్లు, కాటన్ దొరగారి వయస్సు 44 యేండ్లు, తనకన్నా పెద్దవయస్సు కలిగిన శ్రీ వీణెం వీరన్న గారిని ఒక సోదరునిగానే గౌరవించేవారు కాటన్ దొరగారు. (అప్పటికి కాటన్ దొరగారికి ఆస్ట్రేలియాకు చెందిన 'ఎలిజిబెత్'తో మ్యారేజి అయ్యి నాలుగున్నర సంవత్సరాల వయస్సు కలిగున్న చిన్నారి పాప లేడీహోప్ కలిగియున్నారు.)

గోదావరి ఆనకట్ట పనులు ప్రారంభమైన తొలినాళ్ళలో గోదావరి జిల్లాల నుండి పనిచేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో అధికారం ఉన్నా నిర్బంధ విధానాన్ని పాటించకుండా దూర ప్రాంతాల నుండి (అప్పటికి ఎడ్లబండ్లు, గుర్రపు బండ్లు తప్ప ఎటువంటి ప్రయాణ సౌకర్యాలు లేవు) అనగా ఒరిస్సా, బెంగాళ్ రాష్ట్రాల నుండి అనేక వందల మందిని తీసుకు వచ్చి తర్ఫీదు ఇస్తూ రోజువారి చెల్లించే సొమ్మును నిక్కచ్చిగా

గారి లోని నిజాయితీ నిబద్ధతను గ్రహించిన ఇస్తున్న తరుణంలో శ్రీ వీణెం వీరన్న గారి లోని నిజాయితీ నిబద్ధతను గ్రహించిన గోదావరి పరివాహక ప్రాంత వాసులే కాకుండా కృష్ణా, గుంటూరు మండలాలలోని అనేక మంది శ్రామికులు కూడా ఆకర్షితులై ఆనకట్ట నిర్మాణానికి పూనుకున్నారు. మరియు శ్రీ వీణెం వీరన్న గారి పూర్వీకులు, సోదరులకు ఉన్న పలుకుబడి పరిచయాలతో మన్య ప్రాంతంలోని కోయజాతుల వారిని కూడా కూడగట్టి వారందరికి ఆనకట్ట నిర్మాణ పనులకు (ఇంతకు ముందు ఇటువంటి పనులు ఏ మాత్రము తెలియని వారికి) తగిన తర్ఫీదు ఇస్తూ వీరిని మరింత ఉత్సాహపరిచేందుకు త్వరితగతిని ఆనకట్ట పనులు పూర్తి చేయించుకునేందుకు ఆదివారం సెలవు దినంగా ప్రకటించి పని చేయని ఆదివారం నాటి కూలి సొమ్మును కూడా శనివారం సాయంత్రమే ముందుగా ఇచ్చి వేస్తూ అధిక శ్రమ చేయించుకోవటం లేదనే భావనను వారిలో పుట్టించి ఆనకట్ట నిర్మాణ అధికారులపై విశ్వాసం కలిగించినారు. శ్రీ వీణెం వీరన్న గారు. ఇంతే కాకుండా ఈ శ్రామికుల కొరకు నివాసాలను గోదావరి తీరాన ఏర్పాటు చేసి వీరి ఆరోగ్య, ప్రాణ రక్షణలకు తగు జాగ్రత్తలను తీసుకునేందుకు అనేక మంది వైద్యులను నియమించి వారందరిని తమ కన్న బిడ్డల్లా చూసుకుంటున్నారనే అపురూప భావనను కలిగించి 1851 నాటికి దాదాపు పదివేల మందికి పైగా శ్రామికులను సమకూర్చుకుని ఈ మహాయజ్ఞంలో పాలుపంచుకునేలా చేసారు కాటన్ దొరగారి సూచనలతో శ్రీ వీణెం వీరన్న గారు.

1852 ఏప్రిల్ నాటికి అనగా ఐదు సంవత్సరాల ఆనకట్ట నిర్మాణం పూర్తయ్యే సమయం వరకు ఎప్పుడూ ఎక్కడ అవినీతి అరాచకాలకు ఆస్కారం ఇవ్వకుండా తన పర్యవేక్షణలో ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా కనీసం ఒక వ్యక్తి కూడా చనిపోకుండా, గాయపడకుండా ఆనాటి మహాద్భుత గోదావరి ఆనకట్టను నిర్మించడంలో అత్యున్నత పాత్రను పోషించారు శ్రీ వీణెం వీరన్న గారు.

1848లో ఒక పర్యాయం మరియు 1851లో మరో పర్యాయం ఈస్ట్ఇండియా కంపెనీ నుండి అనేక కారణాలవల్ల సొమ్ము రావటం ఆలస్యమైనా పనులు ఆగకుండా శ్రామికులను ఉత్తేజపరుస్తూ వారికి తగిన కూలీ సొమ్ము చెల్లిస్తూ అటు అధికారులు

ఇటు శ్రామికులు ఒకరికొకరు సహకరించుకునేలా చేసారు. ఒక సదర్భంలో 1848 లో స్వదేశీయులు తీర ప్రాంత జమిందారులైన ప్రగత వ్యతిరేకులు కొందరు కాటన్ వీరన్నల శత్రువులు అయిన ఇతర ఆంగ్లేయుల అధికారుల చేసిన అడ్డుపుల్లలతో గోదావరి ఆనకట్ట నిర్మాణం ఆగిపోయింది అనే వదంతులు ఏర్పడిన కాలంలో కూడా దాదాపు మూడు నెలలు పని నిలిచిపోవలసిన సమయంలోనూ శ్రీ వీఔం వీరన్న కాటన్ దొరల మీద ఉన్న అపార గౌరవం విశ్వాసాల కారణంగా తాత్కాలికంగా కూడా ఏనాడు పనులు ఆగకుండా చేసేవారు ఆనాటి శ్రామికులు.

ఈలోగా ఆగని ఆనకట్ట నిర్మాణ పనులను, కాటన్ దొర మరియు శ్రీ వీఔం వీరన్నల చిత్తశుద్ధిని గమనించి ఆనాటి ఈస్ట్ఇండియా కంపెనీ ప్రభుత్వం తమకందిన వ్యతిరేక పిర్యాదులను ప్రక్కకు పెట్టి తమ అభిప్రాయాలను మార్చుకుని ఆనకట్ట నిర్మాణానికి కావలసిన సొమ్మును, ముడి సరుకులను సరఫరా చేయడం మొదలు పెట్టింది. చివరికి 1852 మార్చి 31 నాటికి ఆనకట్ట నిర్మాణం సంపూర్ణంగా పూర్తి అయింది అని నివేదికను అందించగలిగారు కాటన్ దొరగారు.

శ్రీ వీఔం వీరన్న గారి సహకారంతో ఆయనగారి కృషి, పట్టుదల, నిజాయితీ, అంకిత భావాల కారణంగానే తన కన్న కలలు నెరవేరాయని గ్రహించిన శ్రీ కాటన్ దొరగారు ఈ క్రింది విధంగా ఆంగ్లభాషలో శ్రీ వీరన్న గారిని ప్రశంసిస్తూ మరో నివేదికను పంపారు. కాటన్ గారి స్వదస్తూరితో 'శ్రీ వీఔం వీరన్న అనే హైందవ పురుషోత్తముడు నాకు లభించకుండా ఉండి ఉంటే, నేను అనుకున్నట్లుగా ఇంత వేగంగా ఈ గోదావరి ఆనకట్టను అపూర్వ ఘనకీర్తితో ఇలా పూర్తిచేయలేక పోయేవాడిని. వారికి నేను జన్మతహా ఋణపడి ఉంటాను' అని వ్రాసుకున్నారు. ఇంతే కాకుండా వీరన్న గారి శ్రమశక్తికి ప్రతిఫలంగా ఆయనకు మరేదైనా మేలు చేయమని ఈస్ట్ఇండియా కంపెనీ వారిని మరియు తదుపరి కాలంలో విక్టోరియా మహారాణిని అభ్యర్థించారు.

శ్రీ ఆర్థర్ కాటన్ దొరగారి అభ్యర్ధనల కారణంగానే ముందుగా ఈస్ట్ఇండియా

కంపెనీ వారు 'రాయబహుదూర్' అనే బిరుదునిచ్చి సత్కరించారు. నేటి గోదావరి ఆనకట్టకు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న మెర్నిపాడు అనే గ్రామ ఆదాయాన్ని శ్రీ వీణెం వీరన్న గారికి దాఖలాపరుస్తూ నిర్ణయం తీసుకున్నారు విక్టోరియా మహారాణిగారు.

1844 నుండి 1852 గోదావరి ఆనకట్ట నిర్మాణ పనులు పూర్తి అయ్యే వరకు మధ్యలో అనేక పర్యాయములు కాటన్ దొరగారు అస్వస్థతకు గురై ఆస్ట్రేలియా మరియు లండన్ వెళ్ళిపోయి అనేక మాసాల తరువాత తిరిగి వచ్చినా ఎటువంటి పొరపాట్లు జరుగకుండా గోదావరి నిర్మాణ పనులు ఇతర ఆంగ్లేయ అధికారులతో ఆయనకు ఉన్న సఖ్యతతో ఆయా కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉండేవారు. నిర్మాణ సమయంలోనూ, నిర్మాణానంతరం 1857 వరకు విపరీతంగా కురిసిన వర్షాల కారణంగా గోదావరి వదలు వచ్చి అనేక చిన్నా పెద్ద ప్రమాదాలు గోదావరి ఆనకట్టకు వచ్చి పడినా సకాలంలో తగిన సమయ స్ఫూర్తితో ఆయాపనులను ఆ నాటి బ్రిటీష్ పాలకులచేత చేయించేవారు శ్రీ వీణెం వీరన్న గారు.

అలా 1852 నుండి శ్రీ వీణెం వీరన్న గారు చనిపోయే వరకు అనగా 1867 సంవత్సరం ఆరు నెలల ముందు వరకు ధవళేశ్వరం హెడ్‌లాక్ క్వార్టర్స్ వద్దనే ఆయన ఎక్కువ సమయం గడుపుతుండేవారు. ఆ కారణంగా అధిక శ్రమ, విపరీతమైన ఎండల తాకిడి వల్ల, జులై మాసంలో పచ్చకామెర్ల వ్యాధికి గురై అక్టోబరు 12వ తారీఖు రాత్రి పరమపదించారు. ఆయన అంతిమ కోరిక ప్రకారం నేటి ధవళేశ్వరం హెడ్‌లాక్ ప్రాంతంలోనే ఆయన పార్థీవ శరీరానికి దహన సంస్కారాలు జరిపి ఆ మహానుబావుడి అస్థికలను పవిత్ర గోదావరిలో నిమగ్నం చేసారు. ఈ కారణంగానే ఈయనను దహన పరిచిన ప్రాంతంలోనున్న రాతిగోడకు ఈయన పేరును అంగ్లభాషలో చెక్కించారు అనాటి గోదావరి బ్యారేజి ఉద్యోగులు ఈవిధంగా, "V. Veranna Garu, Roybahadhoor, Sub Engineer 1867 అని.

1940లో ఈ కారణజన్ముడి ఘనతను గ్రహించి ఉన్న శ్రీ బులుసు



Scanned by CamScanner

ప్రాంతమూర్తిగారు కాటన్ దొరగారి విగ్రహం వద్దనే శ్రీ వీణెం వీరన్న గారి వివరాలను తెలిపే శిలాస్థాపాన్ని కూడా నిర్మించారు. అయితే 1986లో వచ్చిన తీవ్రమైన వరదల కారణంగా కాటన్ దొరగారి విగ్రహంతో పాటు శ్రీ వీణెం వీరన్న గారి వివరాలు తెలిపే ఆ శిలాస్థాపం కూడా కొట్టుకుపోయింది అంటారు ప్రముఖులు. ఆ తదుపరి 1988లో శ్రీ నందమూరి తారక రామారావుగారి ప్రోత్సాహంతో ధవళేశ్వరం బ్యారేజి వద్ద నిర్మించబడిన 'కాటన్ మ్యూజియం'లో శ్రీ వీణెం వీరన్న గారి చిత్రపటాన్ని కూడా ఆవిష్కరించడం జరిగింది.

తెలుగు వారి అప్యాయత, అభిమానాలను, నీతి నిజాయితీలను, నిస్వార్థ, త్యాగగుణాలను 170 ఏళ్ల క్రితమే తెల్ల దొరలకు తెలియ చెప్పిన ఇటువంటి గొప్ప చరిత్రగలిగిన శ్రీ వీణెం వీరన్న గారిని మనం మన పూర్వ పాలకులు మరుగున పరచటం మహాపరాధం. కాబట్టే గోదావరి జిల్లాలోని వారికే నూటికి తొంభై అయిదు మందికి శ్రీ వీణెం వీరన్న గారి గురించి తెలియకపోవటం జరిగింది. కావున తక్షణమే పౌర సంఘాలవారు, వివిధ పార్టీల వారు, అభ్యుదయ భావాలు గలిగిన వారు వెంటనే స్పందించి శ్రీ వీణెం వీరన్న గారి శిలావిగ్రహాలను ధవళేశ్వరం బ్యారేజి వద్ద మరియు 'మెర్నిపాడు' గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద, అట్లే గోదావరి తీరప్రాంతాలలోను, ఇతర గ్రామాలలోనూ కాటన్ దొరగారి శిలావిగ్రహాలు ఉన్న ప్రతీచోటా శ్రీ వీణెం వీరన్న గారి శిలావిగ్రహాలను నెలకొల్పాలి. ధవళేశ్వరంలో కాటన్ దొరగారి పేర 'కాటన్ పేట' ఎలా ఉందో రోడ్డుకవతల శ్రీ వీణెం వీరన్న గారు నివసించిన ప్రాంత వీధి పేరును కూడా 'శ్రీ వీణెం వీరన్న వీధి' అని నామకరణం చెయ్యాలి మరియు పాఠ్యాంశాలన్నింటిలో తప్పక చేర్చాలి. ఇటువంటి మహానుభావుల స్మృతిచిహ్నాంగా మనం ఈ కార్యక్రమాలు చేయగలిగితే మన తరం వారికే కాకుండా భావితరాల వారికి కూడా ఇటువంటి గొప్ప వ్యక్తుల యొక్క విశిష్టతలను తెలియచెప్పిన వారమవుతాము. కావున రానున్న 2015 గోదావరి పుష్కరాలకు అధిక జనసందోహం ఈ ప్రాంతాలకు వచ్చి ఇచ్చటి ప్రదేశాలను దర్శిస్తారు కాబట్టి తప్పక శ్రీ వీణెం వీరన్న గారి శిలావిగ్రహాలు ఇప్పటి నుండి ఏర్పాటు చెయ్యాలని, ఆదర్శభావాలున్న అఖిలాంధ్ర తెలుగువారందరినీ అభ్యర్థిస్తున్నాను.



Scanned by CamScanner



**IN MEMORY OF RAI BAHADUR VENEM VEERANNA GARU DIED IN OCTOBER 1867**

Worked on the Godavari Anicut works under General Sir Arthur Cotton as a Sub-Engineer with Mental ability and energy. His works were recognized by the Government for having largely Aided for the successful accomplishment of a Great work and in recognition of these services The Government were pleased to grant him encashment of Revenue of the Village Marnipadu near Dolwaiswaram and an Acknowledgement is made in the village of Marnipadu.

## తెలుగుఅర్థం

గోదావరి ఆనకట్ట నిర్మాణ సమయంలో సర్ ఆర్థర్ కాటన్ గారితో కలిసి సబ్ ఇంజనీర్‌గా పనిచేసిన శ్రీ వీణెం వీరన్నగారికి ఇచ్చటకు దగ్గరలో ఉన్న మెర్నిపాడు గ్రామ వ్యవసాయ ఆదాయాన్ని శాశ్వతంగా వారికి దాఖలు పరచడమైనది. (ఈ శిలాస్థూపాన్ని 1986లో వచ్చిన వరదలకు ధవళేశ్వరం బ్యారేజి వద్ద గండి పడి ఈ శిలాఫలకంతో పాటు ప్రక్కనే ఉన్న శ్రీ కాటన్‌గారి విగ్రహం కూడా మునిగి కూరుకుపోయింది.) ఈ విషయాన్ని గ్రహించని నూతన ఆనకట్ట నిర్మాణ సారధులు ఈ శిలాస్థూపాన్ని మరియు కాటన్ దొరగారి విగ్రహాన్ని వెలికితీయకుండా అలానే నిర్మించేశారు.



Scanned by CamScanner

# విశాఖపట్టణంలోని సెయింట్ జాన్స్ చర్చ్

## 1844 జూన్ 6వ తేది



నూతనముగా నిర్మించిన ఆ చర్చి ఆవరణలోకి ప్రవేశించిన ఆజానుబాహుడైన ఒక వ్యక్తి అక్కడ ఉన్న ఒక బ్రిటీష్ సైనికుని ద్వారా తాను వచ్చిన సమాచారాన్ని లోపల ఉన్న సార్‌కు తెలియజెప్పమని పంపించాడు.

కొన్ని క్షణాలలోనే చర్చి ద్వారం నుండి 6 అడుగుల అందగాడు శ్వేత వర్ణ ఛాయతో, కోలముఖంతో సుకుమారమైన శరీరంతో మిలమిలా మెరిసిపోతు తీక్షణమైన వెలుగులు వెదజల్లె చూపులతో బయటకువచ్చిన ఆ ఇంగ్లీషు దొరగారికి సెల్యూట్ చేశాడు. అప్పటికే గుఱ్ఱం దిగి వున్న ఆ వ్యక్తి.

అచ్చ తెలుగు సాంప్రదాయంలో ప్రతి నమస్కారం చేసిన కెప్టెన్ ఆర్థర్ థామస్ కాటన్ 'మీ పేరు?' అని ప్రశ్నించగా 'వీరన్న సార్!' అంటూ బదులిచ్చాడు ఆ ఆజానుబాహుడు. 'హో! వీరన్నగారన్నమాట?' అంటూ కనుబొమ్మలు ఎగురవేస్తు షేక్ హ్యాండ్ ఇచ్చారు కాటన్ దొరగారు. 'ఒట్టి వీరన్నసార్' అంటూ అప్పటికే ఆయన తెలుగు మాట్లాడుతున్న విధానానికి ఆశ్చర్యపోతూ వినయంగా పలికాడు వీణెం వీరన్న గారు. 'ఒట్టి వీర అన్న' అయితే మాకు మీరు సోదర సమానులే అంటూ వీరన్నగారి భుజాన్ని తట్టారు కెప్టెన్ ఆర్థర్ కాటన్ దొరగారు.

ఇలా ప్రారంభమైన వీరిరువురి కారణజన్ముల పరిచయం ఆనాటి నుండి అంతకు ముందు గోదావరిపై పరిశీలనలో ప్రణాళికలు, నివేదికలు అందించి ఉన్న ఈస్ట్ ఇండియా

కంపెనీ అధికారుల రిపోర్టుల పరిశీలన నుండి గోదావరి నది ఉద్భవం సాగర సంగమం వరకు నదీ ప్రవాహ పరిశోధన మరియు ధవళేశ్వరం వద్ద గోదావరి నదిపై ఆనకట్ట కట్టి 1852 మార్చి 31 తేదీన జాతికి అంకితం చేసే వరకు అత్యంత ఉన్నతంగా సన్నిహితంగా ఎంతో సహసోపేతంగా సాగిపోయింది ఈ కారణజన్ముల స్నేహ జంట.

★ అప్పటికి కాటన్ దొరగారి వయస్సు 41 సంవత్సరములు. వీణం వీరన్నగారి వయస్సు 50 సంవత్సరములు.

★ అప్పటి ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు పంపే తమ ప్రతినిధులకు ఆ ప్రాంత భాష మాట్లాడేవిధంగా తగిన పండితులతో శిక్షణ ఇప్పించి కలకత్తా మరియు మద్రాస్ ప్రెసిడెన్సీల నుండి పంపించేవారు ఆయా ప్రాంతాలకు. ఆ కారణంగానే కాటన్ దొరగారు వీణం వీరన్నగారితో అచ్చతెలుగులో పై విధంగా మాట్లాడగలిగారు.

★ విశాఖపట్టణంలో ఈ 'సెయింట్ జాన్స్ చర్చి' నిర్మాణానికి మరియు సముద్ర తీరాన ఉన్న ఈస్ట్ ఇండియా కంపెనీ కాలనీలు సముద్ర నీటి కోతకు గురికాకుండా తగిన చర్యలు తీసుకునేందుకు 1843లో కాటన్ దొరగారిని విశాఖపట్టణం పంపించి ఉంది మద్రాసు ప్రెసిడెన్సీ.

★ మద్రాసు ప్రెసిడెన్సీ అనగా దక్షిణ భారత ప్రాంతాన్ని (నేటి కర్నాటక, కేరళ, తమిళ్‌నాడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు) తమ పరిపాలనలో కొనసాగించేందుకు నాటి మద్రాసు నగరంలో నిర్మించుకున్న 'సెక్రటరేట్' లాంటిదన్నమాట. ఇది ఈస్ట్ ఇండియా కంపెనీవారి దక్షిణ భారత దేశ రాజధాని అధికార నివాసం. ఆనాటి ఉత్తర భారతదేశానికి రాజధాని కలకత్తా.

★ అప్పటికి కాటన్ దొరగారికి ఆస్ట్రేలియాకు చెందిన ఎలిజిబెత్‌తో 2 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహమై బేబిహోప్ అనే ఏడదిన్నర పాపతో డాల్ఫిన్ నోస్ కొండపై నివాసం ఉండేవారు.

★ కాటన్ వ్యక్తిగతంగా మితభాషి, నిరాడంబపరుడు, హాస్యప్రియుడు, కోపం వస్తే ఎంతటివారినైనా ఆఖరికి తనపై అధికారులనైన నిలదీసి వంగ్యంగా ప్రశ్నించగలిగే మనస్తత్వం కలిగినవాడు.



Scanned by CamScanner

# కాటన్ జన్మ స్థలం - తల్లిదండ్రులు బాల్య-యవ్వన దశల జీవిత విశేషాలు

ఇంగ్లాండ్‌లో క్రైస్తవ మత గురువులు అధికంగా నివసించే 'కాంబర్గ్ మీర్ అబీ' అనే పవిత్ర స్థలంలో కాల్వెలీ-హెన్నీ దంపతులకు 10వ సంతానంగా జన్మించాడు.

చిన్నతనం నుండి నీరు, జలధారలు, జలప్రవాహాలు అంటే ఎంతో మక్కువ కల్గిన బాల కాటన్ తమ కాలనీలోని ఉద్యానవనాలలో నీటి పారుదలను సక్రమంగా సాఫీగా ప్రవహింపజేసేందుకు అనేక అనితరసాధ్య ప్రయోగాలను చేసి అచ్చటి వారికి చూపేవాడు బాల కాటన్.

తన 15వ ఏటా ఇంగ్లాండ్ దేశం తరపున భారతదేశంలోని ఫిరంగిదళంలో పని చేసేందుకు 'ఏడిస్ కొంబ్' అనే బ్రిటీషు ప్రభుత్వ మిలటరీ శిక్షణాలయంలో చేరాడు. ఆ తదుపరి 18వ ఏటా ఈస్ట్ ఇండియా కంపెనీ తరపున భారతదేశంలోని మద్రాసు ప్రెసిడెన్సీలో పనిచేయడానికి ఓడలో బయలుదేరి అప్పటికి సముద్రప్రయాణం ద్వారా తప్ప మరో మార్గంలేని కాలంలో నాలుగు నెలలకు పైబడి సముద్ర ప్రయాణం చేసి మద్రాసు చేరుకున్నాడు యవ్వన కాటన్ (ఆ రోజుల్లో ఈ సముద్ర ప్రయాణాలలో అనేక మంది సాగరగాలుల ప్రభావం కారణంగా విషజ్వరాలకు గురియై మార్గమధ్యంలోనే మరణించేవారు. ఇలా జరగకుండా భారతదేశానికి ముఖ్యంగా మన దక్షిణ భారతదేశానికి ఇతడు సురక్షితంగా చేసురుకోవడం మన అదృష్టం).

భారతదేశంలోని మద్రాసు ప్రెసిడెన్సీకి చేరుకున్న తరువాత సెకండ లెఫ్టినెంట్ ఇంజనీరు హోదాలో ఒక ఏడాది పాటు నాటి మద్రాసు ప్రెసిడెన్సీ ఇంజినీరింగ్ శాఖలో శిక్షణ పొంది తమిళ, కేరళ, కర్ణాటక ప్రాంతాలలో నేటి ప్రవాహాలను పరిశీలించి వాటి పటిష్ఠత కోసం సూచనలు ఇచ్చేవాడు ఈ యవ్వన కాటన్. మరియు సైనిక అవసరాల కోసం, ఆహార నిల్వల కోసం సముద్ర తీరాన నేటి థామస్ మౌంట్ ప్రాంతాలలో భవనాలను, గిడ్డంకులను నిర్మించాడు.



Scanned by CamScanner

ఆనాటి ఈస్ట్ ఇండియా కంపెనీ వారికి ఫ్రెంచ్‌వారి ప్రోత్సాహంతో పాలన సాగిస్తున్న బర్మా వారికి మధ్య యుద్ధం ప్రారంభమై 1824లో తన 20 ఏళ్ళ వయస్సులో ఆ యుద్ధములో ఫస్ట్ లెఫ్టినెంట్ హోదాలో ఫిరంగిదళ అధిపతిగా పాల్గొని ఈస్ట్‌ఇండియా కంపెనీ వారికి విజయం సాధించి పెట్టాడు. ఈ యుద్ధంలో అనేక మందిని హతం చేసిన కాటన్ మనస్సు వికలమై పశ్చాత్తాప హృదయంతో "ఇక ప్రాణాలు తీసే ఉద్యోగాలు ఏమాత్రం చేయను, ఇకనుండి ప్రాణాలు పోసే ఉద్యోగాలు మాత్రమే చేస్తా"నని దేవునికి వాగ్ధానం చేసుకుని తన జీవిత కాలమంతా ఆ వాగ్ధానానికే కట్టుబడి జీవితం కొనసాగించాడు కాటన్ దొర.

మద్రాసు వచ్చిన తరువాత మరికొన్ని సంవత్సరాలు నీటి పారుదల శాఖలో సూరింటెండెంట్‌గా పనిచేసి కెప్టెన్ హోదాకు ఎదిగి భారతదేశానికి ఆనాటి సిలోనుకు మధ్యనున్న పాంబన్ జలసంధి (హిందువుల రామసేతు) లోతు చేసి చుట్టూ తిరిగి అధిక ప్రయాణం చేయకుండా ఆ జలసంధి మార్గం ద్వారా ప్రయాణ దూరాన్ని తగ్గించి సమయాన్ని కూడా ఆదా చేసి చూపాడు కాటన్. ఆ కారణంగా అప్పటి నుండి ఇప్పటికి భారత శ్రీలంకల మధ్య ప్రయాణ దూరం బాగా తగ్గి రాకపోకలు వర్తక వాణిజ్యాలు బాగా పెరిగాయి. ఈ కార్య సాధనలతో అహర్నిశలు శ్రమించి అశ్వస్థుడైన కాటన్ 1827 ప్రాంతంలో కొన్నాళ్ళు విశ్రాంతి తీసుకునేందుకై ఇంగ్లాండ్ వెళ్ళిపోయాడు.


ఆ తరువాత 1830లో భారతదేశానికి తిరిగి వచ్చి ప్రఖ్యాతిగాంచిన కావేరి నదిపై 2 చిన్న ఆనకట్టలను నిర్మించి కావేరి డెల్టాను సస్యశ్యామలం చేసి ఈస్ట్‌ఇండియా వారికి ఆ ప్రాంతం నుండి దేశములోనే అత్యధికి వ్యవసాయ ఆదాయం సమకూరేలా చేసి నదులపై ఆనకట్టలు నిర్మించడంలో కాటన్ ప్రముఖుడే కాదు ఘనుడు అనే కీర్తిని కూడా సంపాదించుకున్నాడు.

అలా తన ప్రయోగాలు ఫలించిన ఆత్మస్థైర్యముతో అలుపెరగని మరికొన్ని ఘనమైన నిర్మాణ పనులు చేసి మరలా అస్వస్థుడై ఈసారి విశ్రాంతికై ఆస్ట్రేలియాలోని




Scanned by CamScanner

హోబర్ట్ పట్టణ సమీప ప్రాంతంలోని నదితీరానికి వెళ్ళిపోయాడు. ఆస్ట్రేలియాలో ఉన్న కాలములో ఎలిజిబెత్ అనే అందమైన దయార్ద్ర హృదయం కలిగిన యువతి ప్రేమలో పడి వివాహం చేసుకుందాం అని అక్కడ అన్ని ఏర్పాటు చేసుకున్న సమయంలో అక్కడి ఆనాటి ప్రముఖ డాక్టర్లు 'ఇతడు రెండు సంవత్సరాల కన్నా ఎక్కువ కాలం బ్రతకడు' అని నిర్ధారణ చేసినా పట్టు విడువని ఎలిజిబెత్ 'అతనితో మరణించేవరకు అది ఎంతకాలమైన నే జీవిస్తాను' అంటూ వివాహం చేసుకుంది కాటన్ దొరగారి మనస్తత్వానికి సరిజోడు అనదగిన ఎలిజిబెత్. ఈ అనురాగ దేవత కారణంగానే ఆ తరువాత మన కోసం ఈయన 96 ఏండ్లు బ్రతికి మన భారతీయులందరికి ఎంతో మేలు చేశాడు.




**గోదావరి ఆనకట్ట నిర్మాణ సమయంలో కాటన్ దొరగారు కుటుంబ సమేతముగా నివసించిన నివాసం (నేటి బొమ్మూరు కొండపై ఉంది)**




**సొంత ఇల్లే లేని కాటన్ దొరగారికి 1870 ప్రాంతంలో బ్రిటన్‌లో ఆయన బావమరుదులు ఆయనకు కట్టించి ఇచ్చిన నివాసం**

# 1844 ఆగష్టు మాసం 12వ తేది రాజమహేంద్రి

గోదావరి తీరాన్ని, ఈ నదీ ప్రవాహ తీరుతెన్నులను పరిశీలించేందుకు విశాఖపట్టణం నుండి కోరంగి రేవులో దిగిన కాటన్ దొరగారిని తోడ్కొని రాజమహేంద్రి వచ్చిన వీణెం వీరన్న గారితో కలిసి వీరిరువురు అనేక ప్రయాణాలు పరిశీలను చేసి అనేకనేక ప్రణాళికలు, నివేదికలు ఇటు మద్రాసు ప్రెసిడెన్సీకి అటు లండన్‌లోని ఈస్ట్ ఇండియా కంపెనీవారి ప్రధాన కార్యాలయానికి వీరన్న గారితో వ్రాసి పంపించి 1846 డిసెంబర్ 23న లండన్‌లోని ఈస్ట్ ఇండియా కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఆమోదముద్ర పొంది 1847 మే మాసము నుండి గోదావరి ఆనకట్ట నిర్మాణ పనులు ప్రారంభించారు కాటన్ వీరన్నలు.




ముందుగా పట్టిసీమ వద్ద ఆనకట్ట కట్టాలనుకుని కాటన్ దొరగారి పరిశీలించిన అప్పట పోలవరం సంస్థానాధిశులు, వ్యతిరేకతలు వ్యక్తం చేసిన కారణంగా ఆ నిర్ణయాన్ని అయిష్టంగానే విరమించుకున్నారు కాటన్ దొరగారు.




ఆ తరువాత రాజమండ్రి దిగువన ధవళేశ్వరం ప్రాంతంలో వరుసగా నాలుగు లంకలు ఉన్న ప్రాంతాన్ని ఆనకట్టకు అనువైన ప్రాంతంగా నిర్ణయించుకున్నాడు ఆర్థర్ కాటన్.




Scanned by CamScanner




ఇక మార్పులేని తన నిర్ణయాన్ని ఖచ్చితంగా తెలుపుతూ వీణం వీరన్నగారి ప్రోత్సాహంతో నివేదికను తయారు చేసి మద్రాసు ప్రెసిడెన్సీ మరియు లండన్‌కు పంపించారు




ఆనకట్ట నిర్మాణానికి ఎన్నుకున్న ప్రదేశములో అప్పటికి లభించిన అతి కొద్దిమందితో కాటన్ - వీరన్నలు పనులు ప్రారంభించడం.



నాటి కలకత్త, మద్రాసు నగరాల నుండి తెప్పించిన యంత్రాలతో పనులు చేయుటకు శ్రామికులకు సూచనలు ఇస్తున్న కాటన్ - వీరన్నలు



కాటన్ దొరగారి సృజనాత్మకతతో ఆనకట్ట పునాదులను
బావి నూతుల ఆకారంలో త్రవ్వించి నిర్మించుట



అనేక స్థానిక నాటు పడవల ద్వారా ఆనకట్ట నిర్మాణానికి రాతి ఫలకలను
శ్రామికుల ద్వారా సరఫరా చేయించుట.



1852 మార్చి నాటికి ఇంచుమించుగా ఆనకట్ట నిర్మాణం పూర్తి చేస్తున్న సందర్భము



Scanned by CamScanner

# 1852 సంక్రాంతి రోజు
# పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు ప్రాంతం

ఇలా గోదావరి నదిపై 5 సంవత్సరాల కాలంలో నిర్మాణం పూర్తి చేస్తూ (మధ్యలో కాటన్ దొరగారు ఇండియాలో 3 సంవత్సరాలు మాత్రమే ఉన్నారు.) ఆయన ఉభయగోదావరి జిల్లాలలో అప్పుడప్పుడు ఉన్న 2 సంవత్సరాల కాలంలో వీణెం వీరన్న గారితో కలిసి నాటి ఉభయగోదావరి జిల్లాలలో తిరుగుతూ ప్రజలను, రైతులను చైతన్య పరుస్తూ సమావేశాలు నిర్వహించేవారు. పంటల అభివృద్ధి కొరకు నూతనంగా కాలువలు తవ్వుకుని నీటి ప్రవాహాలను ఎలా దారిమళ్ళించుకుని ప్రగతి బాటలో పయనించాలో వారికి ఉద్బోధించేవారు.



గోదావరి ఆనకట్టను జాతికి అంకితం చేసిన తరువాత కృష్ణా డెల్టా కాలువను అనుసంధానం చేసి కాకినాడ నుండి మద్రాసు వరకు నౌకారవాణాకు అవకాశం కల్పించారు. ఆ తదుపరి దక్షిణ భారత దేశం చీఫ్ ఇంజినీర్ పదోన్నతి పొంది అనేకనేక జలప్రవాహాల తీరుతెన్నులను పరిశీలించి తన పర్యవేక్షణలో (ఉదాహరణకు కృష్ణ బ్యారేజ్, తుంగభద్ర సుంకేసుల ఆనకట్ట) మరికొన్ని ఆనకట్టలు నిర్మించి నీటి నిల్వల రిజార్వయర్‌లు పంటల అభివృద్ధి కొరకు పెద్ద పెద్ద కాలువలు (ఉదాహరణకు పెన్నా, కడప, కర్నూలు కాలువలు త్రవ్వించి కృష్ణా నది నందికొండ, గోదావరి నదిపై పోచంపాడు జలాశయాలను సూచనలు చేసి 1860 రిటైర్డ్ అయ్యి బ్రిటన్ వెళ్ళిపోగా అప్పటి ఈస్ట్ ఇండియా కంపెనీ పాలన ముగిసి బ్రిటీష్ మహారాణి పాలన రాగా, ఆమె చేతుల మీదుగా 'సర్' అనే

బిరుదును పొంది సర్ ఆర్థర్ కాటన్ అయ్యారు. ఈ మహనీయుడు భారతదేశంలో ఇలా ఎన్నెన్నో నిర్మాణాలు నిర్మించినా, సూచించినా, ఇంతటి ఘనచరిత్రను సొంతం చేసుకున్నా తన సొంతానికి తన సంతానానికి కనీసం ఒక చిన్న ఇల్లు కూడా సొంతంగా నిర్మించుకోలేని ఆత్మాభిమాన ధనుడు నిస్వార్థ నిజాయితీ పరుడు, త్యాగశీలి, అసలుసిసలైన దైవకుమారుడు సర్ ఆర్థర్ కాటన్.

## భారతదేశంపైనున్న అభిమానంతో కాటన్ మరలా మరలా రావటం

1863 మరియు 1867 సంవత్సరాలలో సర్ ఆర్థర్ కాటన్ బ్రిటీష్ ప్రభుత్వ అభ్యర్ధనల మేరకు, గంగానది మరియు ఒరిస్సాలోని ముఖ్య నదులపై ఆనకట్టలు నిర్మించే సూచనలు చేసేందుకు వచ్చి ఎంతో విలువైన అమోఘ సలహాలను నివేదికలను అప్పటి ప్రభుత్వానికి అందించాడు. ఈ సందర్భకాలంలోనే హిమాలయాల నుండి కన్యాకుమారి వరకు సమస్త నదులను అనుసంధానం చేసి యావత్ భారతదేశాన్నే సస్యశ్యామలం చేసే వినూత్న నివేదికలను, మ్యాప్‌లను తయారు చేసి ఈ విధంగా జల రవాణాను కూడా ప్రోత్సహించవలసినదిగా ఆకాంక్షించాడు సర్ ఆర్థర్ కాటన్.

ఆనాటి ఆయన అందించిన నివేదికలను, పటాలను పరిగణనలోనికి తీసుకుని ఈనాటి మన ప్రభుత్వాలు దాదాపు 150 సంవత్సరాలు తరువాత ఇప్పుడు ప్రయత్నిస్తున్నాయి. ఈ విధంగానైనా సర్ ఆర్థర్ కాటన్ ఆలోచనలన్ని మన వాళ్ళు ఆచరణలో పెడితే ప్రపంచంలోనే అత్యంత సంపన్నదేశంగా భవిష్యత్ కాలంలో మన భారతదేశంలో దశదిశలా వెలిగిపోతుంది.

## గమనిక :

మరెంతో సమగ్ర సంపూర్ణ సమాచారంతో గోదావరి పుష్కరాల సమయానికి ఈ కారణజన్ముల సహసోపేత విజయగాధను 'కాటన్-వీరన్న' అనే పేరిట మరో 300 పేజీల పుస్తకం తెలుగు, ఇంగ్లీషు భాషలలో మనవారందరికి అందించబోతున్నాను. మరియు తెలుగు, ఇంగ్లీషు భాషలలో డాక్యుమెంటరీని కూడా నిర్మించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్నవారందరికి దృశ్యపరంగా చూపించబోతున్నాను.

**రచయిత, పరిశోధకుడు, దర్శకనిర్మాత**
**బుద్దిగ సాయి గణేష్**


Scanned by CamScanner

# THE VERY FIRST TELUGU ENGINEER SRI VEENEM VEERANNA (1794-1867) WHO SHOWED RIVER GODAVARI TO MR. COTTON IN 1844.

## Preface

It is an imminent necessity to know about the very first Engineer from Telugu land Mr. Veenem Veeranna not only by the inhabitants of Godavari corridor but also by the people who have not inhaled the breeze of Godavari and drink its Water.

Everybody knows Mr. Arthur Cotton who built the Godavari Barrage. But, the unknown was Mr. Veenem Veeranna who, as a loyalist and Confidant giving moral support to Mr. Cotton , had worked day in and day out for completion of the Godavari Barrage. Even the authors who had written books on Godavari Barrage and on Mr. Cotton failed to mention about him. It might be because they could not gather more information regarding Date of birth, important events pertaining to Mr. Veeranna thereby they could not mention about him in their writings. However, some of the authors have mentioned about Mr. Veeranna in brief in their writings saying that (1) Mr. Veeranna, a Telugu Engineer took part an important role in the construction of Godavari Barrage (2) His name is still visible on a Stone erected nearby the Barrage Locks (3) Mr. Cotton had written in his Dairy praising the services of Mr. Veeranna. (4) His services were appreciated in National and International meetings (5) In appreciation and recognition of his services, The East India Company donated the Taxes paid by the Village of "Mernipadu" amounting to Rs. 500/- per year (The rate of a rice bag was Rs. 5/- during that time) for not only for his Life time but also to his Heirs . After the takeover of reigns of India by Queen Victoria after 1860, the Madras Presidency alongwith Mr. Cotton honored Mr. Veeranna with the title of "Roy Bahadur" which is superior to the title of "Raj Bahadur" . Since then, the Writers, Authors etc. are evincing keen interest to know about Mr. Veeranna's Place of Birth, Region, Caste, Religion, his Education, his introduction to Mr. Cotton in those days and arrangement of 10,000 Laborers by him and training given to them for Barrage construction etc.

At the outset, I, during my 19th year of my age in the year 1974 read the books about Mr. Veenem Veeranna in the Library at Bhimavaram, West Godavari District and also the age old books preserved by my ancestors. While reading the book "Gouda Vamsothpatthi Marthandam" written in the



Scanned by CamScanner

year 1942 by my Grandfather Mr. Margani Subba Rao,( resident of Rajahmundry) I could get some more information about Mr. Veenem Veeranna with regard to his parental status and caste. Since then till 1986, having been obsessed with the anecdotes of this great Telugu Engineer, I developed more interest in knowing about him primarily because of my entry in Film Industry.

Some of the Prominent Persons of Film Industry at Madras and friends told me that Ms. Lady Hope, daughter of Mr. Cotton Dora had already written a book on the Life History of her father wherein the mention of Mr. Veenem Veeranna was made. Prominent Politician and noted Person Sri Balusu Satyanarayana had written a book on Mr. Cotton Dora before the independence. I read the books of Sri Kothapalli Veerabhadra Rao written in the year 1989 and Sri Siddani Nagabhushanam written in 1994. Sri Kavana Sarma translated the book of Ms. Lady Hope which also I had read. Since then, with a view to produce a film on the life of Mr. Veenem Veeranna, I had put in concerted efforts to get the important information pertaining to the First Telugu Engineer Mr. Veenem Veeranna and I was successful in getting this very-very important information.

During the process of obtaining the information on Mr. Veenem Veeranna, I found out the places of the ancestors of fourth generation of Mr. Veeranna and talked to them personally and obtained the information on Mr. Veeranna that was available with them. However, during this process, I was bewildered to note that some of the ancestors of Mr. Veeranna have shown their impatience and expressed their "No Knowledge" about Mr. Veeranna. Some of these ancestors felt that I am obtaining this information to make money and tried to insult me. Nevertheless, undeterred, I went ahead to search for more information on Mr. Veeranna. As it was my life desire to obtain full information on Mr. Veeranna, I felt that it was my Luck as I succeeded in my efforts in getting the required information on Mr. Veeranna. I, therefore, place on record my sincere thanks for the information given in the year 2003 to Mr. Veeranna's Fourth Generation Grandson Late Sri Veenem Subramanyeswara Rao and his Brother Sri Veenem Venkata Narayana Rao and also to Fifth Generation Grandsons Mr. Veenem Mohan Nagendra Prasad, Mr. Veenem Bhaskara Rao and Veenem Aruna.

Since **Godavari Puskaralu** will start from 14th July 2015, I am of the opinion that this is high time to disseminate the Life History of our First Great Telugu Engineer Mr. Veenem Veeeranna to all Telugu People. Accordingly, I have written a Novel on the Real Life History of this Great Engineer Mr.



Scanned by CamScanner

Veenem Veeranna and also prepared a Cinema script for the same which I hereby mention, in brief.

- **Buddiga Sai Ganesh**
**Writer, Cine Director & Producer**

## LIFE HISTORY OF MR. VEENEM VEERANNA, FIRST TELUGU ENGINEER IN INDIA.

Mr. Veenem Veeranna was born in the caste of Sistu Karanalu which belongs to Shaiva Community and Heirs of Parasura Gothram (now being called as Patnaiks, Mahantu in Orissa). His ancestors and his father Sri Veenem Kollaiah were the natives of Rajahmahendra Nagaram. His Great Grandfathers worked as Accountants/Ghanankulu during the period of Rajanarendrudu. His mother Smt. Veera Raghavamma belonged to Dommagudem Village, nearby Bhadrachalam. Mr. Veenem Veeranna was born on 3rd March 1794 and was the first son to his Parents followed by three brothers and one sister. The ancestors of Mr. Veeranna worked in different Departments of East India Company. His father Mr. Veenem Kollaiah, because of his employment at Machilipatnam in the Government Office of British Empire, had left Mr. Veeranna during his childhood with mother and therefore he used to commute between Machilipatnam and Rajahmahendri. Having settled in Rajahmahendri, Mr. Veeranna had completed his primary education there.

Subsequently, after completion of Higher education in Anglo Indian College at Machilipatnam, as per the advice of his father, he went to Bengal State which was under the rule of British Empire and completed the Overseer which includes Engineering Course there. He then had the training in Engineering Wing under the English Trainers at Madras and as per their advice he joined the Irrigation Department as a small employee in the year 1840 under British Government at Rajahmahendri. During this period, in the year 1844, welcoming Mr. Arthur Cotton who came to Rajamahendri to analyze the Godavari basin Mr. Veeranna introduced himself to Mr. Cotton and then started his career as his Assistant.

Mr. Veeranna married Ms. Venkateswari (Venkayamma) in the year 1820 and had four sons and one daughter viz. Veenem Venkataratnam (first son) Veenem Janardhana Swamy (second son), Veenem Kollaiah (third son) Veenem Seetharam Swamy (fourth son) and Eluru Bapamma (Daughter).



Scanned by CamScanner

Since then, Mr. Veeranna not only worked as an Assistant to Mr. Cotton Dora but also moving as a Family Member of the latter had carried out notable works, a few of them were (1) House hold duties of Mr. Cotton (2) Social security to Mr. Cotton (3) Providing Maid Servants and Servants (4) Managing the works of Mr. Cotton during the period of his ill-health. Taking care of these, Mr. Veeranna accompanied and travelled with Mr. Cotton to far of places upto 1500 KMs in Godavari Basin on foot and on Horses for months together when there was no conveyance of Engine Boats, eating only bananas, mangoes and guava fruits. Giving required protection to Mr. Cotton from Way thieves, wild animals and dreaded poisonous snakes Mr. Veeranna continued these works upto 1845. At that time, East India Company provided two Assistants only to Mr. Cotton for carrying out his jobs.

Having prepared the Project Plans, after the Rainy Season, from the month of November till the start of the construction work of Godavari Barrage, both Mr. Veeranna and Mr. Cotton travelled interior places of East and West Godavari Districts and Krishna Districts which were called as Rajahmundry District at that time and enlightened the Farmers, Workers the need for water canals for agriculture purpose and made them to dig water canals through self-help for this purpose. They had put in untiring efforts at times foregoing their food, to accomplish the desired results.

Mr. Veeranna was 53 years old while Mr. Cotton Dora was 44 years at the time of inauguration of the construction work of Godavari Barrage in 1847. Though Mr. Cotton Dora was younger to Mr. Veeranna, he treated Mr. Veeranna as his Brother . Mr. Cotton Dora and his wife Ms. Eligibeth, an Australian Lady had four years Daughter named Lady Hope at the time of inauguration of this Project.

In the initial days, though the local workers did not come forward to work for the Project, Mr. Veeranna brought workers from Orissa and Bengal states and trained them to work for the Project. The workers were paid proper wages for their daily works which had impressed not only the locals but also the workers of neighboring places of Krishna and Guntur regions who subsequently participated in the construction works of this Project till it was completed. There was no transport except bullock and Horse carts in those days. With the influence his fore-fathers had with the Tribals, Mr. Veeranna was successful in getting the Tribal workers also to work for this Mega Project. He trained them for this work. He declared Sunday as Holiday and paid the wages on Saturday itself which induced confidence in the minds of workers. He constructed shelters for the workers and provided the medical



Scanned by CamScanner

facilities and took care of them in all respects. In this process by the year 1851, he gathered around 10,000 workers who participated in this Mega Project and got the works completed as per the directions of Mr. Cotton Dora.

There were no complaints of corruption nor any deficiency in the administration and the management with the perfect planning and coordination implemented by Mr. Veeranna. The most important was that there was not a single accident or death occurred during the time of construction of this Mega project. Thus, Mr. Veeranna took a vital role and his contributions were noteworthy in every respect pertaining to Godavari Barrage.

Though in the year 1848 and again in 1851 some delay took place in receipt of the money from East India Company for payment of wages to the workers, Mr. Veeranna managed and arranged the money and made the payments to the workers with a view to enthuse the workers for continuing the works. Surprisingly, there were rumors spread by some local Jamindars who had opposed the construction as well as by opponents in English empire that the construction work of the Barrage was stopped. Despite these rumors , the workers deposing their confidence in Mr. Cotton Dora and Mr. Veeranna continued their works. Not giving cognizance to such rumors, The East India Company having noted the progress of the construction works as well as the sincerity of Mr. Cotton Dora and Mr. Veeranna sent the money and the raw material for continuation of work which ultimately resulted in completion of all Project works by 31 March 1852.

Mr. Cotton Dora had sent a Report to East India Co. stating that without the dedication, enthusiasm, sincerity shown by Mr. Veeranna, his dreams would have not come true in construction of the Barrage. He also made a noting with his own hand writing stating that " Had I not got Mr. Veeranna, a Great Hindu, I would have not completed this Great Project, hence I am indebted to Mr. Veeranna through out my life". Not only this, Mr. Cotton Dora recommended to East India Co. and requested Queen Victoria to honor Mr. Veeranna suitably for the contributions made by the latter. In response, the East India Co. had taken a decision to donate the income received from the village "Mernipadu" which is 20 KMs away from the Barrage to Mr. Veeranna. Also, Queen Victoria conferred Mr. Veeranna with the title of "Roy Bahadur".

Mention may be made here that from 1844 till the project was



Scanned by CamScanner

completed in the year 1852, during the absence of Mr. Cotton Dora who was away to London due to ill health, Mr. Veeranna with his rapport with the English Officers had continued the Project works. Also, after construction of the Barrage, he used to get the required works carried out by the British Administration during the Godavari Floods.

Afterwards, Mr. Veeranna continued to spend his time at Dowlaiswaram Head Locks only till his death in the year 1867. Mr. Veeranna due to overstrain and severe summer at that time, fell sick with Jaundice in the month of July and breathed his last on 12th October. As per his wish, his last rites were performed at Head Lock area only and his ashes were immersed in Holy Godavari river. Therefore, the employees of Godavari Barrage inscribed his name "V. Veeranna", Roybahadhoor, Sub Engineer 1867" on the Rock Wall situated at Head Lock area. (Now this Rock-Slate is not visible due to growth of bushes and no Board has been kept here).

Sri Bulusu Samba Murthy has got a Rock-slate installed, duly inscribed with the anecdotes of Mr. Veeranna at the site of statue of Mr. Cotton Dora. But, alongwith the statue of Mr. Cotton Dora this rock-slate was also washed away in the floods in the year 1986. However, in the year 1988 with the support of Sri Nandamuri Taraka Rama Rao the photo of Mr. Veeranna was unveiled in the Museum of Mr. Cotton Dora. (However, now the features of Mr. Veeranna faded away in the photo of Mr. Veeranna in the Museum).

**The End.**

## RESPONSE FROM THE PEOPLE'S REPRESENTATIVES AND PEOPLE

With a view to bring out the above for the purpose of disseminating this information pertaining to a Great Telugu Engineer, I, having collected the available information with strenuous efforts, have requested the Local Member of Parliament Sri Maganti Muralimohan in this regard who have appreciated my work and acknowledged the need for bringing out the history of this Great Telugu Engineer. Accordingly, on 10.10.2014, Sri Maganti Murali Mohan, Hon.Ble MP instructed the concerned Officials of the Irrigation Department, Dowlaiswaram to get the location where the British Govt. had erected a Rock-Slate depicting the name of Sri Veenem Veeranna cleaned which was completely grown with bushes etc.. The Irrigation Department has carried out these works swiftly and then the 147th Death Anniversary of Sri Veenem Veeranna was celebrated at Dowalaiswaram Barrage Head Lock

which was attended by Sri Maganti Muralimohan, Hon.ble besides other prominent persons of the State. Also, Sri Muralimohan unveiled the photograph of this great engineer in the Cotton Museum, Dowlaiswaram. Added to this, a Display Board was erected at the site showing the age old Rock-slate which can be seen by the public visiting the site. The services of Sri Veenem Veeranna were acclaimed with one voice and they also appreciated my efforts for bringing out the history of this great Engineer which would definitely give an impact on the present day Engineers.

Further, not only me but every citizen of this country feel proud to know the history of this great Engineer. Therefore, my request to everybody is to view further details through internet browsing on "First Telugu Engineer" or (2) Veenem Veeranna, or (3) Budiga Sai Ganesh.

Now, the history of this great Engineer will be known to every person especially those visiting Rajahmundry during the ensuing Godavari Puskaralu.

**BUDDIGA SAI GANESH**
**HISTORY WRITER, CINE DIRECTOR & PRODUCER**
**Mobile No. 9848066771**

## MY HUMBLE APPEAL

It is unpardonable on the part of our Rulers for they kept aside the history of a Great Person Mr. Veeranna who brought to the knowledge of British 170 years ago about the sincerity, affection, sacrificial nature, and honesty the Telugu People possess. Due to the lethargy on the part of the Government, most of even local people are not aware of this Great First Telugu Engineer Mr. Veeranna.

Therefore, the Government should immediately take action to erect the Statues of Mr. Veeranna at Dowlaiswaram Barrage, at the Gram Panchayat Office of Mernipadu village, as well as at the villages located in Godavari Basin including at the places where the statues of Mr. Cotton Dora were erected. As the street where Mr. Cotton Dora lived was named as "Cotton Peta", the street where Mr. Veeranna lived should also be named as "Sri Veenem Veeranna Veedhi". The history of Mr. Veeranna should be included in the Educational Text Books which would enable the future generation to know the history of Mr. Veeranna and imbibe his qualities too.



Scanned by CamScanner

Since Godavari Puskaralu are slated to be held 2015 where lakhs of people visit Rajahmundry, it is necessary to start the action atleast from now to erect the Statues of this Great First Telugu Engineer Mr. Veeranna so as to facilitate the Puskaralu Public to visit these places also which every Telugu Person will feel proud of it.

I therefore, request and make this humble appeal to every Telugu Person for the above.



**BUDDIGA SAI GANESH**
**HISTORY WRITER, CINE DIRECTOR & PRODUCER**

## BIO-DATE

| | | |
|---|---|---|
| Name | : | **BUDDIGA SAI GANESH** (D.O.B. 17-07-1960)<br>(Producer & Director, Artist, Writer)<br>A.P. Film Chamber Ex-Vice Chairman |
| Native Place | : | Bhimavaram, West Godavari Dist., A.P. (India) |
| Permanent &<br>& Present Address | : | Andhra Pictures New Talent Productions<br>Sri Vishnu Priya Films, Sai Ganesh Media<br># 8-2-269/19/152-A, Street No. 6,<br>Indira Nagar, Banjara Hills, Road No. 2,<br>Hyderabad - 500 033. |
| E-mails | : | buddigasaiganesh@gmail.com<br>andhrapictures1@gmail.com<br>newtalentproductions@gmail.com |
| Experience in field | : | 35 Years above<br>(Cell:9848066771, 8885766771) |
| Produced to Stright and Dubbing Telugu Movies | : | Already Released 17 Movies<br>Under Production<br>Sri Tulasi Mahatyam (Mythalogical)<br>Bandhu Mitrulaku Swagatham |



Scanned by CamScanner



‘ కారణజన్ములు’ పుస్తకావిష్కరణ వేదికపై రాయ్‌బహదూర్ వీణెం వీరన్న
చిత్రపటానికి పూలమాల వేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు




వీరన్నకు బ్రిటిష్ ప్రభుత్వం ఇచ్చిన
‘ రాయ్ బహదూర్’ బిరుదుప్రదాన పతకం




వీరన్న ఉపయోగించిన కత్తి

Scanned by CamScanner

# Kārana Janmulu

## Cotton - Veeranna

Buddiga Sai Ganesh




పుట్టింది ... తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రిలో
పెరిగింది...పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో
ఉద్యోగరీత్యా వున్నది....ఏలూరు, విజయవాడలలో
దర్శకుడు కావాలన్న ఆశయంతో తిరిగింది చెన్నై, ముంబై
ప్రస్తుతం దర్శకుడు, నిర్మాత, నటుడు, రచయితగా తెలుగు చలనచిత్ర సీమలో కొనసాగుతూ ఇప్పటి వరకు 17 చలన చిత్రాలు నిర్మించాను.

ఈ జీవన ప్రయాణక్రమంలోనే రానున్న పుష్కరాలను పురస్కరించుకుని, ' కారణ జన్మలు' అనే ఈ చారిత్రాత్మక చిత్రకథను ఎన్నో ఆసక్తికర అంశాలతో అపురూపంగా రాసుకున్నాను. మామూలు సినిమా కథలా ఒక చోట కూర్చుని రాసిన చిత్రకథ కాదు ఇది. ఇంతకు ముందు గోదావరి మీద, కాటన్ మీద వ్యాసాలు, కవితలు, కథలు పుస్తకాలు రాసిన రచయితల రచనలను పరిశీలించి, ఆయా ప్రాంతాలను ప్రత్యక్షంగా దర్శించి, చారిత్రాత్మక అంశాలను నిర్ధారించుకొని, ఉత్తేజకర,ఆదర్శ, అంకిత భావాలు కలిగిన ఇద్దరు మహోన్నత త్యాగధనుల యదార్ధ జీవిత గాధలను ఈ చలనచిత్ర కథగా రూపొందించుకున్నాను.
ఆ ఇరువురిలో ఒకరు సర్ ఆర్థర్ కాటన్ అయితే... మరొకరు రాయ్‌బహద్దూర్ వీణెం వీరన్న. ఈయన గురించి మొట్టమొదటిసారిగా నేను మాత్రమే పరిశోధన చేసిన చరిత్రలోని ముఖ్యాంశాలను సంక్షిప్తంగా అందిస్తున్నాను. ఇంతటి ఘన చరిత్ర కలిగిన మన తెలుగుజాతి రత్నం వీరన్న చిత్రపటం, శిలావిగ్రహాలు కాటన్‌గారి పక్కన లేకపోవటం శోచనీయం. ముఖ్యంగా గోదావరి బ్యారేజ్ వద్ద, ఆనాటి ప్రభుత్వం ఆయనకు శాశ్వత ఇనాంగా ఇచ్చిన మెర్నిపాడు గ్రామంలోను తప్పనిసరిగా వీరన్న శిలా విగ్రహాలు నెలకొల్పి మన తెలుగు తేజాన్ని గౌరవించుకోవలసిన అవసరం ఎంతో వుంది.

గోదావరి నదిపై ధవళేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మించి, తెలుగు ప్రాంతాన్ని అన్నపూర్ణగా తీర్చి దిద్దడమే కాక భారతదేశంలోని అనేక నదులపై ఆనకట్టలు రూపకల్పన చేయడంలో ప్రధాన పాత్రవహించి లక్షలాది ఎకరాలకు నీరందించిన ఘనుడు సర్ ఆర్థర్ కాటన్ అయితే...

" మహోన్నతుడైన ఒక వ్యక్తి నాకు లభించకుండా వుండి వుంటే...గోదావరి ఆనకట్ట నిర్మాణం ఇంత సులువుగా...ఇంత వేగంగా...ఇంత ఘనకీర్తితో పూర్తయ్యేది కాదు అని నిక్కచ్చిగా, నిజాయితీగా నేను ఈ తొలి తెలుగు భారతీయ ఇంజనీర్ గురించి చెప్పగలను " అని కాటన్ చే ప్రశంసించబడిన మహనీయుడు రాయ్‌బహద్దూర్ వీణెం వీరన్న.



Scanned by CamScanner